WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఆగస్టు 17, 2024 | సంపుటి - 20 | సంచిక 337 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## నియంత్రణ నిల్

# రేషన్ అక్రమ దందా ఫుల్

### జగిత్యాల నుండి రాజన్న సిరిసిల్లకు

- ఎక్సల్ బండ్లతో పట్టపగలే రైస్ మిల్లులకు తరలింపు
- అధికారులకు గిరాకీ పెంచుతున్న వార్తా కథనాలు

**జగిత్యాల ప్రతినిధి ఆగస్టు16( నినాదం):**

**రైల్లో టికెట్ లేని ప్రయాణీకుడు దొరికితే బావుండన్నట్లుగా ఉంది జగిత్యాల జిల్లాలోని కొందరు అధికారుల తీరు. అక్ర మాలకు పాల్పడుతున్న వారిని అదుపుచేయ కపోగా,అక్రమ దందాపై వార్తలు వచ్చిన పుడల్లా వారి మామూళ్లను పెంచేస్తున్నట్లు తెలిసింది. జిల్లాలోని కొడిమ్యాల, పూడూరు,మల్యాల మొదలగు ప్రాంతాల్లో రాత్రీపగలు సాగుతున్న రేషన్ అక్రమ దందా ఆగటంలేదు.**

అధికారుల పూర్తి సహకారం ఉండటంతో అక్రమార్కులు తమ వ్యాపారాన్ని పక్క జిల్లా రాజన్న సిరిసిల్ల వరకు విస్తరించారు. అక్కడి బోయిన్ పల్లి కి చెందిన ఓ రైస్ మిల్ తో పాటు ఇతర రైస్ మిల్లులకు సైతం పట్టపగలే టివిఎస్ ఎక్సల్ బండ్ల ద్వారా పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. కరీంన గర్ ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్,పెద్ద పల్లి జిల్లాల్లో సదరు దందాకు ఫుల్ స్టాప్ పడటంతో ఇక్కడి ఇద్దరు ఖల్ నాయక్ లకు గిరాకీ మరింతపెరిగింది. దానికి అధి కారుల అండదండలూ తోడవ్వటంతో వీరి వ్యాపా రం మూడు పువ్వులు ఆరుకా యల్లా సాగుతోంది.

ఏదేమైనా పాచిపండ్లోడు పనిచేస్తే బంగా రు పండ్లోడు తిన్నట్లు, ప్రభుత్వం పేదల కోసం కోట్లనిధులు వెచ్చిస్తుంటే వాటిల్లో 70 శాతం ఇలాంటి ఖల్ నాయక్ ల జేబుల్లోకి వెళుతున్నాయి. సర్కారు నిధులకు చిల్లు పడే ఇలాంటి దుర్మార్గానికి ముగింపు పాడకపోతే కాంగ్రెస్ ప్రజాపా లన అబాసుపాలు కావటం తప్పదని పలువురు బావిస్తున్నారు.



రాజన్నసిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లిలోని ఓ రైస్ మిల్ కు తరలిస్తున్న రేషన్ బియ్యం



బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్‌ను బీజేపీలో

# విలీనం చేయడం తథ్యం

- అయిన వెంటనే కేసీఆర్‌కు గవర్నర్ పదవి
- కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి వస్తుంది
- రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారు
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నినాదం:**

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండిరచినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. ▸2లో..



విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు.

## జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ

# ఎన్నికలు

- సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ ఎన్నికలు
- అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు.. అక్టోబర్4న ఫలితాలు
- మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు
- ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ ▸2లో..

## వైద్యుల

# నిరసన

### నేడు దేశవ్యాప్తంగా 24 గంటల వైద్య సేవలు బంద్

### అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు




**ఆందోళనల్లో పాల్గొన్న వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు**
**మమత రాజీనామా చేయాలంటూ బీజేపీ నిరసన**
**ప్రభుత్వం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం**
**ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యమంటూ వ్యాఖ్యలు**
**హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముమ్మరం**

కోల్ కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్ హత్యకేసులో నింది తులను శిక్షించాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడు రోజులుగా ఆరోగ్య సేవలు స్తంభించగా, తోటి విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు.

కోల్‌కతా హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. వైద్యురాలి హత్యాచారం తర్వాత నెమ్మదిగా ఆందోళ నలు సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా అల్లరిమూ కలు.. ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేం దుకు ప్రయత్నించడంతో తాజాగా ఈ ఆందోళనలు మరింత ఉధృతం అయ్యాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. తాజాగా కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రి దగ్గర బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నిరసనకు దిగారు.

**న్యూఢిల్లీ,ఆగస్ట్16(నినాదం):**

కోల్‌కతా ఘటనకు నిరస నగా శనివారం ఉదయం 6 గంటల నుంచి దేశవ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల్లో వైద్య సేవలను నిలిపివేయనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ (ఐఎంఏ) ప్రకటిం చింది. ఎమర్జెన్సీ వైద్య సేవలకు మాత్రం మినహా యింపు ఉంటుందని తెలిపింది. అత్యవసర సేవలం దించే క్యాజువాలిటీలు పని చేస్తాయని ప్రకటనలో పేర్కొంది. కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన భారతీయుల్ని తీవ్రంగా కలిచివేస్తోంది. ఆమె హత్యాచారానికి గురైన తీరు గుండెల్ని పిండేస్తోంది. అత్యంత క్రూరంగా ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా పోస్టుమార్టం రిపోర్టు తేటతెల్లం చేస్తోంది. బాధితురాలు తీవ్రంగా ప్రతి ఘటించినట్లుగా కూడా అర్థ మవుతోంది.

## రుణమాఫీ మొత్తం

# బోగస్

- అడ్డమైన ఆంక్షలు.. అర్థంలేని షరతులు
- అన్నదాతలను సిఎం నిండాముంచారు
- రుణమాఫీ పేరిట సీఎం మోసానికి తెరలేపారు
- రేవంత్‌పై కేటీఆర్ ఆగ్రహం



వివరాలు 2లో..

రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెర లేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శిం చారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయ డానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండి పడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం కేటీఆర్ మాట్లాడారు.

## 'జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే

# ఉద్యోగాలు భర్తీ

### టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నినాదం:** 02

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు షెడ్యూల్ ప్రకారంగానే భర్తీ చేస్తామని, ఇందులో ఎలాంటి మార్పు లేదనీ టీజీపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ ఎం మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం (ఆగస్టు 15) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కమిషన్ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



## పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్

# సానుకూలత

- సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ
- అరగంట పాటు వివిధ అంశాలపై చర్చ
- ఫోర్త్ సిటీ ఏర్పాటుపై సుదీర్ఘ చర్చ

**న్యూఢిల్లీ,ఆగస్ట్16(నినాదం):**

సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కిడికి వెళ్లినా తెలంగాణకు పెట్టుబడులు రప్పించడమే లక్ష్యం గా అడుగులు వేస్తున్నారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అవుతున్నారు కూడా. రెండు రోజుల పర్యటన లో భాగంగా ఢల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు వివిధ అంశాలపై చర్చించారు. ▸2లో..





# ఎమ్మెల్సీగా ప్రమాణంచేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్

### ప్రమాణం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్16(నినాదం):**

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లు శాసనమండలిలో అడుగుపెట్టారు. ఈ మేరకు ఇద్దరితో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ సి.మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన తర్వా త కోదండరామ్ మాట్లాడారు. ▸2లో..

## మరో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం

### హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్, ఆగస్ట్16(నినాదం):**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తుంది. మరో రెండు గంటల పాటు భారీ వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, బంజారా హిల్స్, మాధాపూర్, హైటెక్స్ సిటీ, పంజాగుట్ట, అమీర్ పేట్ పలు ప్రాంతాలలో వాన కురుస్తుంది.

▸▸తరువాయి 2లో..

**రూపాయికి శస్త్ర చికిత్స చేసేదెలా** 04 **రూపాయి బలహీనంతో భారంగా విదేశీ విద్య**



# బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయడం తథ్యం





తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

శ్రీహరికోట :

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు.ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది ప్రాజెక్టుకు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది.

# పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సానుకూలత

**మొదటిపేజీ తరువాయి**



అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూ సమావేశమయ్యారాయన.తెలంగాణలో నాలుగో సిటీని ఏర్పాటు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబా ద్, సైబరాబాద్ ఉండగా, ముచ్చెర్లలో నాలుగో సిటీకి ప్లాన్ చేస్తున్నారు. అక్కడ స్పోర్ట్స్ మాత్రమే కాకుండా ఐటీ, హెల్త్ విభాగాలను రప్పించేందుకు ప్రణాళికలు రచించారు. అమెరికా, కొరియా టూర్‌లో కొత్త సిటీ గురించి రేవంత్ టీమ్ చెప్పడం, తాను పర్యటనకు వస్తామన్నారు అక్కడి వ్యాపారవేత్తలు.రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ క్రమంలో ఆయనతో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు సమావేశమయ్యారు. ఫోర్త్ సిటీ ఏర్పాటు గురించి ఆయనకు వివరించారు. ఈ విషయంలో మీ విజన్ అద్భుతంగా ఉందన్నారు యంగ్. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తంచేశారు. ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్లు విస్తరణకు అపారమైన అవకాశాలు ఉండడంతో త్వరలో హైదరాబాద్‌ను సందర్శిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం తర్వాత ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యుంగ్ లియు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య పెట్టుబడుల అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై రాహుల్ ట్వీట్ చేశారు. యంగ్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందని, సాంకేతిక ఆవిష్కరణలపై తాము చర్చలు జరిపామన్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. 1200 కోట్ల రూపాయలతో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్‌లో ప్లాంట్ నెలకొల్పింది. ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో నెల లేదా రెండు నెలల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. దీనిద్వారా తొలి ఏడాదిలో 25వేల మంది ఉపాది అవకాశాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

# రుణమాఫీ మొత్తం బోగస్



**హైదరాబాద్,ఆగస్ట్16(నినాదం):**

రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెర లేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శించారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయడానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఈ రుణమాఫీ.. స్వతంత్ర భారత దేశంలోనే రైతులకు జరిగిన అతిపెద్ద మోసమని కేటీఆర్ మండిపడ్డారు. ఒక దారుణమైన దగా, ఒక మాయ అని అన్నారు. రైతన్నలతో క్రూరమైన పరిహాసం ఆడిరదని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులు, కూతలు-కోతలతో రైతు రుణమాఫీ ఉందన్నారు. అన్నదాతలను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని అన్నారు. అర్హులైన రైతుల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 40వేల కోట్లు అవుతుందని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు.

ఒక సంవత్సరం నేను కడుపుగట్టుకుంటే ఈ డబ్బును అనాయసంగా కట్టేయొచ్చని రేవంత్ చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ ఈ లెక్క మారింది.. 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించిందని తెలంగాణ సీఎంవో జూలైలో ఒక ట్వీట్ చేసిందని తెలిపారు. రుణం తీసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులే అని ఎన్నికల ముందు చెప్పారని.. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ లెక్కలు చూస్తే.. ఉద్యోగికి రుణమాఫీ కట్.. పెన్షనర్‌కు కట్.. ఇన్‌కం ట్యాక్స్ కట్టేటోళ్లకు కట్.. రేషన్ కార్డు లేకుంటే కట్ చేశారని కేటీఆర్ అన్నారు. ఇవన్నీ ఎన్నికల ముందు చెప్పలేదని అన్నారు. సీఎం అంటే నిజానికి చీఫ్ మినిస్టర్.. కానీ ఇప్పుడు కటింగ్ మాస్టర్‌లా పరిస్థితి అయిపోయిందని ఎద్దేవా చేశారు. 60 శాతం మందికి ఎగ్గొట్టి.. కేవలం 40 శాతం మందికి చేసి.. 100 శాతం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఇంత కుమించిన దగా, మోసం, రైతు ద్రోహం మరొకటి ఉండదని విమర్శించారు.

### సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో మోసం

సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకులు, అధికారుల చుట్టూ పడిగాపులు గాచే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. అంకెలు మార్చి.. రంకెలు వేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. మార్పు మార్పు అని రైతులను ఏమార్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి మోసం.. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేవుడి మీద ఒట్లు పెట్టి రెండో మోసం.. కేసీఆర్ మీద ద్వేషం.. సకలజనులకు మోసం.. అనేది ప్రభుత్వ పాలసీగా ఉందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మోసం, రెండు లక్షల ఉద్యోగాలు మోసం.. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 మోసం, తులం బంగారం మోసం, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు మోసం, 4వేల నిరుద్యోగ భృతి మోసం, జాబ్ క్యాలెండర్ మోసం, దళితులకు 12లక్షలు ఇస్తామన్న మోసం, ఆటో అన్నలకు ఏడాదికి 12 వేలు మోసం, రైతు కూలీలకు నెలకు వెయ్యి మోసం, కౌలు రైతులకు రైతు భరోసా మోసం.. మొత్తంగా చూస్తే రుణమాఫీనే అతిపెద్ద మోసం అని విమర్శించారు.

రుణమాఫీకి ఎన్నికల ముందు చెప్పింది 40వేల కోట్లు, కేబినెట్ తీర్మానంలో చెప్పింది 31వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26వేల కోట్లు అని చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఆఖరకు నిన్నటివరకు జరిగిన రుణమాఫీ కేవలం 17,934 కోట్లు మాత్రమే అని తెలిపారు. 22,37,748 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. ఇన్ని కోతలు పెట్టి.. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి.. చిల్లర మాటలు, చిల్లర కూతలు అని విమర్శించారు. ఇందులో కూడా ఎన్ని వస్తాయో, ఎన్ని ఖాతాల్లో పడతాయో, దానికి సంబంధించి ఎన్ని కటింగ్‌లు ఉంటాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటి దఫాలో ఒకటే టర్మ్‌లో 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ చేశామని కేటీఆర్ చెప్పారు. మొదటి టర్మ్‌లో లక్ష రూపాయల వరకే రుణమాఫీ చేస్తే.. 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ అయ్యిందని అన్నారు. ఇప్పుడు రెండు లక్షల రుణమాఫీకి కూడా 17,934 కోట్లు అవుతుందని ప్రశ్నించారు. ఈ ఒక్క లెక్కతో కాంగ్రెస్ రుణమాఫీ ఎంత దగానో, ఎన్ని లక్షల మందిని ముంచారో అర్థమవుతుందని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ చేసి, రైతుబంధు కూడా వేశామని చెప్పారు.

మొత్తంగా చూస్తే.. 72వేల కోట్ల రైతు బంధును అకౌంట్లలో డిపాజిట్ చేశామని తెలిపారు. అదే సమయంలో దాదాపు 30వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అంటే రైతులకు రుణమాఫీ, రైతుబంధు రూపంలో లక్ష కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. వానకాలానికి ఇవ్వాల్సిన రైతుభరోసా 11,400 కోట్లు ఎగ్గొట్టావ్ కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూలైలో రైతుబంధు పడేదని.. ఇవాళ రైతుబంధు పడిరదా? అని అడిగారు. రైతుబంధు ఇచ్చే సూచన కూడా కనిపించడం లేదని అన్నారు. మొన్న యాసంగిలో ఎకరానికి 7500 ఇవ్వలేదని.. అప్పుడు 4వేల కోట్లు ఎగ్గొట్టారని కేటీఆర్ విమర్శించారు. రైతుభరోసా కింద ఓవరాల్‌గా ఇవ్వాల్సిన 15వేల కోట్లలో అది ఇవ్వలేదు. రైతు రుణమాఫీ కింద 17వేలు ఇచ్చి ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ దగా, మోసం అని అన్నారు. రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసినవాడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. పాత గోడకు కొత్త సున్నం వేసినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.

### నీ అడ్డమైన ఫీట్లు చూసి..

నీ అడ్డమైన ఫీట్లు చూసి.. ఇన్ని రకాల మోసాలు చేయొచ్చా అని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్లు కూడా ఆగమవుతున్నారని అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ త్వరలోనే విలీనం అవుతుందని, ఆ వెంటనే కేసీఆర్ గవర్నర్, కేటీఆర్ కేంద్రమంత్రి కాబోతున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. పంద్రాగస్టుకు స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్పారని కేటీఆర్ అన్నారు. ఈ విషయం తమకు తెలియక.. పిచ్చోళ్లలెక్క ఇన్ని రోజులు ఉత్తర భారత దేశానికి వెళ్లామని ఎద్దేవా చేశారు. ఇంత గొప్ప ముఖ్యమంత్రిని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటే ఆయన మానసిక సంతులనం మీద అనుమానం కలుగుతుందని కేటీఆర్ అన్నారు. పాపం ఆయనకు ఏదో అయినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని వెంటనే వైద్యులకు చూపించాలని ఆయన కుటుంబసభ్యులకు సూచించారు. పిచ్చోడి చేతిలో రాయిలా మారితే రాష్ట్రానికి ప్రమాదమని అన్నారు. ఒక విజన్ లేదు, విధానం లేదు, డొల్ల మాటలు, కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణంచేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్

**మొదటిపేజీ తరువాయి**

తాను ఎమ్మెల్సీగా నియామకం కావడంతో ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ పదవిని అదనపు బాధ్యతగా మాత్రమే భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నేను ఎప్పుడూ ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షల మేరకు పనిచేస్తానని ప్రకటించారు. ఈ పదవి చాలామంది బలిదానాలు చేయడంతో వచ్చిందని, వాళ్లను ఎప్పటికీ మరవమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వీరిద్దరిని గతంలోనే నామినేట్ చేయగా.. ఈ విషయంపై బీఆర్ఎస్ హైకోర్టుకు వెళ్లింది. నియామక గెజిట్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ విషయంపై ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీగా నియామించాలంటూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ రద్దు చేసిన సంగతి తెలిసిందే.



## 'జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే ఉద్యోగాలు భర్తీ

అనంతరం కమిషన్‌లో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్ ప్రకారం గానే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. అందులో పేర్కొన్న విధంగా గడువులోగా పనులు పూర్తిచేయాలని, ఈ మేరకు అవసరమైన నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. ఈ మేరకు ఉద్యోగాల భర్తీ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2024-25 విద్యా సంవత్సరానికి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 20 రకాల ఉద్యోగాలకు సంబంధించి రిక్రూట్‌మెంట్ వివరాలను ఇందులో పొందుపరిచింది. జాబ్ క్యాలెండర్‌లో నోటిఫికేషన్ విడుదల చేసే నెలతోపాటు, నియామక పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలు, పరీక్ష నిర్వహించే బోర్డు, తేదీలు, ఉద్యోగ అర్హతలు.. వంటి తదితర వివరాలను పొందుపరిచారు. తాజా జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరగనున్నాయి. టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు నవంబర్ 17 నుంచి 18 వరకు జరుగుతాయి. ఏడాదికి రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహిస్తామని ఇప్పటికే రాష్ట్ర సర్కార్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అ ప్రకారంగా జాబ్ క్యాలెండర్‌లో కూడా వివరాలను పొందుపరిచారు. 2025 సంవత్సారానికి తొలి విడత టెట్ పరీక్ష జనవరిలో ఉంటుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ అక్టోబర్ 2024లో విడుదల చేస్తారు. ఇక రెండో విడత టెట్ పరీక్ష జూన్ 2025లో నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 2024 నెలలో విడుదల చేస్తారు. ఇక టీజీపీఎస్సీ గ్రూప్ %I%కు కూడా అక్టోబర్ 2024 మరో కొత్త నోటిఫికేషన్ ఇచ్చేందుకు కమిషన్ నిర్ణయించింది. ప్రిలిమ్స్ పరీక్ష ఫిబ్రవరి 2025లో ఉంటుంది. టీజీపీఎస్సీ గ్రూప్ %I%-మెయిన్స్ అక్టోబర్ 2025లో నిర్వహిస్తారు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.



## మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం

వర్షం కాస్త ఊరటనిచ్చింది. భారీ వానతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రుతుపవనాల ప్రభావంతో రానున్న రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరికొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడిరచింది.ఆగస్టు 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, సంగారెడ్డి, మెదక్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సూర్యాపేట, మహబూబ్, వరంగల్, సూర్యపేట, హనుమకొండ, మేడ్చల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం రాత్రి 9 గంటల వరకు సికింద్రాబాద్‌లోని పాటిగడ్డలో అత్యధికంగా 74.8 మి.మీ, బన్సీలాల్‌పేటలో 73.0 మి.మీ వర్షం కురిసింది. వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టీజీడీపీఎస్) అధికారులు వెల్లడిరచారు. ముషీరాబాద్‌లో 73, రామచంద్రాపురంలో 68.5, కూకట్‌పల్లిలో 64.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లాల విషయానికి వస్తే సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 93.5 మిల్లీమీటర్లు, నాగర్ కర్నూల్ జిల్లాలో 87 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే, దయచేసి 040-21111111 లేదా 9000113667కు కాల్ చేయండి.

## జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ:

జమ్ము-కశ్మీర్‌తో పాటు హర్యానా రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. పలు దశల్లో సమీక్షల అనంతరం కశ్మీర్‌లో ఎన్నికలకు ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు కూడా తీసుకున్నామని.. ఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ, అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు జరుగుతాయి. ఫలితాలు అక్టోబర్4న వెలువడతాయి. మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అటు హర్యానలోని 90 నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 1న సింగిల్‌ఫేజ్‌లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు 4న వెలువడతాయి. అక్టోబర్6 వరకూ రాష్ట్రంలో కొడ్ కొనసాగుతుంది. కాగా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఇదే తొలి అసెంబ్లీ ఎన్నికలు. ఆగస్టు 9న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తన బృందంతో జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించారు. వీలైనంత త్వరగా ఇక్కడ ఎన్నికలు నిర్వహించేందుకు కమిషన్ కట్టుబడి ఉందని చెప్పారు. 2024 సెప్టెంబర్ 30లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీలైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, అక్కడ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్నికల సంఘం ప్రకారం.. ఉత్తర కాశ్మీర్‌లోని జిల్లాల్లో చాలా సవాళ్లు ఉన్నాయి. ఇక్కడ చాలా ప్రాంతాలు సున్నితమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లో అనంత్‌నాగ్, బారాముల్లా, బుద్గాం, బందిపూర్, గందర్‌బల్, కుప్వారా, కుల్గాం, పుల్వామా, షోపియాన్, శ్రీనగర్ జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడగా, దక్షిణ కాశ్మీర్‌లో కథువా, సాంబా, రియాసి, జమ్ము, ఉధంపూర్ వంటి జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడ్డాయి.జమ్మూ కాశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించవచ్చని వర్గాల సమాచారం. జమ్మూకశ్మీర్‌లో చివరిసారిగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది కూడా ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. బీజేపీ, పీడీపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మెహబూబా ముఫ్తీ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2018లో సార్వత్రిక ఎన్నికలకు ముందు భాజపా కూటమిని విచ్ఛిన్నం చేయడంతో మెహబూబా ముఫ్తీ ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత 2019లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి కానీ అసెంబ్లీకి ఎన్నికలు జరగలేదు.జమ్మూ కాశ్మీర్‌లో డీలిమిటేషన్ తర్వాత, అసెంబ్లీలో మొత్తం సీట్లు 114 సీట్లకు పెరిగాయి. వాటిలో 24 సీట్లు పీవోకే పరిధిలోకి వస్తాయి. మిగిలిన 90 సీట్లలో 43 సీట్లు జమ్మూ డివిజన్‌లో, 47 సీట్లు కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 87 స్థానాలకు పోలింగ్ జరిగింది. పీడీపీకి అత్యధికంగా 28 సీట్లు వచ్చాయి. దీంతో పాటు బీజేపీకి 25, నేషనల్ కాన్ఫరెన్స్‌కు 15, కాంగ్రెస్‌కు 12 సీట్లు వచ్చాయి. మూడు స్థానాలు ఇండిపెండెంట్లకు, 4 ఇతరులకు దక్కాయి. హర్యానాలోని 90 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం ఇక్కడ బీజేపీ ప్రభుత్వం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 40 సీట్లు గెలుచుకుంది. మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం అయ్యారు. ఎంపీ అయిన తర్వాత నాయబ్ సింగ్ సైనీ ఇక్కడ సీఎంగా ఉన్నారు. మరోవైపు మహారాష్ట్రలో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడి 288 స్థానాలకు ఎప్పుడు ఓటింగ్ జరగనుందో తర్వాత తెలుస్తుంది. ఇక్కడ బీజేపీ-శివసేన (షిండే వర్గం) ప్రభుత్వం ఉంది. జార?ండ్‌లో 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ జేఎంఎం-కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.

# కొత్తగా మరో 11 పంచాయతీలు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం..

- జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం పంచాయతీలు 475..
- నూతనంగా ఏర్పడిన 11 పంచాయతీలతో 486..
- పరిపాలన సౌలభ్యం కొరకు నూతన పంచాయతీల ఏర్పాటు...
- ప్రతిపాదనలకే పరిమితమైన
- కొత్త మండలాలు
- కొత్త గ్రామ పంచాయతీలకు
- ఎన్నికలు నిర్వహించనున్న ప్రభుత్వం..?

**కోదాడ,ఆగస్టు 16 (నినాదం న్యూస్):** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడ్డే దేశ అభివృద్ధి జరుగుతుంది. ప్రజలకు పరిపాలన సౌలభ్యం. అందుబాటులో ఉన్నప్పుడు సమస్యలను పరిష్కరించుకోవచ్చు. రోజు రోజుకు ప్రజల ముందుకే పాలన వస్తుంది. అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఒకప్పుడు నియోజకవర్గ స్థాయిలో పరిపాలన అందుబాటులో ఉండేది. ఆ తర్వాత మండ లాలు ఏర్పడడంతో పరిపాలన ప్రజలకు మరింత చేరువైంది. ప్రతి ఒక్కరూ మండల కేంద్రానికి వచ్చి తమ సమస్యలను, పనులను తీర్చుకున్నారు. మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండ డంతో పరిపాలన సౌలభ్యంసౌకర్యంగా ఉంది.ఆ తర్వాత ప్రజలకు మరింత ప్రజలకు మరింత పరిపాలన సౌలభ్యం కలగాలని ఉద్దేశంతో కొత్తగా గ్రామపంచా యతీలకు కూడా ఏర్పా టు చేశారు. గత ప్రభుత్వము కార్యాచరణను రూపొందించింది.ఈ నేప థ్యంలో మరో అడుగు ముందుకేసి కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో కొత్తగా 11 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. జిల్లా స్థాయి అధికారు లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా ఆమోదిస్తూ 11 గ్రామ పంచా యతీలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.



**11 గ్రామపంచాయతీలతో 486కు చేరిన సంఖ్య...**

ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి.23 మండలాలు ఉన్నాయి. కొత్తగా 11 గ్రామ పంచాయతీల ఏర్పాటుతో 486 గ్రామ పంచాయతీలకు చేరింది. 500 జనాభా పైబడి ఉన్న గ్రామాలను కొత్తగా గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాలోని 23 మండలాల్లో కొత్తగా 11 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మేళ్లచెరువు మండలంలో దుబ్బ తండ, జగ్గు తండా, నడిగూడెం మండలంలో ఎక్లాస్కాన్ పేట తండా, అనంతగిరి మండలంలో అజ్మీర తండా, సూర్యాపేట మండలంలో రూపుల తండా, దుబ్బ తండ, చివ్వెంల మండలంలో గుర్రం తండా, గరిడేపల్లి మండలం కందాయి గూడెం, నేరేడుచర్ల మండలం జానలదిన్న, లల్ లక్ష్మీపురం, మద్దిరాల మండలం గుట్ట కింద తండా,లను కొత్తగా గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం..**

రాష్ట్ర ప్రభుత్వము అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు. సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలో కూడా పాత వాటితోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సన్నాహాలు చేస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం నుండి ఓటర్ల జాబితాలు తెప్పించి వార్డుల వారీగా విభజన విధి విధానాల రూపకల్పన తదితర అంశాలపై మాస్టర్ ట్రైనీలు మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడడంతో పాత గ్రామపంచాయతీలో వార్డుల సంఖ్యతగ్గుతుంది. అందుకు అనుగుణంగా కొత్త గ్రామపంచాయతీలో వార్డుల విభజన, ప్రక్రియ పూర్తి చేయడానికి ఏర్పాట్లు చచేయనున్నారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల ఖరారు విషయంలో అప్పుడే చర్చలు జరుగుతున్నాయి. ఎక్కువ శాతం గ్రామపంచాయతీలో తండాలు కావడంతో ఎస్టీ రిజర్వేషన్లకు అవకాశం కలగనుంది. దీంతో కొత్త గ్రామపంచాయతీలో కూడా రాజకీయ వాతావరణము నెలకొంటుంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటినుంచి పక్కా ప్రణాళికతో పోటీ చేసే వారు ముందుకు సాగుతున్నారు.

**మండలాల ఏర్పాటు ఇప్పట్లో లేనట్టే..?**

కొత్త మండలాల ఏర్పాటు ఇప్పట్లో జరిగే పరిస్థితి కనిపించడం లేదు. అధికారులు ప్రభుత్వానికి కొత్త మండలాల ఏర్పాటు విషయమై ప్రతిపాదనలు పంపగా పెండింగ్లో ఉన్నాయి. మండల పరిషత్తు ఎన్నికలు జరిగే నాటికి కొత్త మండలాల ఏర్పాటు విషయంలో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మండల పరిషత్లకు జూలై 4న, జిల్లా పరిషత్లకు జూలై 5న పదవీ కాలము ముగిసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక అధికారుల పాలనలో మండల, జిల్లా పరిషత్తులు ఉన్నాయి. ఎన్నికలు జరిగే నాటికి కొత్త మండలాల ఏర్పాటు చేసే అవకాశం ఉందని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు..

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌జయంతి వేడుకల నిర్వహణ

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 16 (నినాదం న్యూస్):** ఈనెల 18 న ఉదయం 11 గంటలకు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతున్న జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. ప్రజా ప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలు విజయవంతం చేయాలని వారు కోరారు.

కెనరా బ్యాంక్ Canara Bank
జహానుమా బ్రాంచ్, 18-4-42/6, శంషేర్‌గంజ్, ఆర్‌బిఆర్ కాంప్లెక్స్, జహానుమా-500053, ఫోన్: 8328885156

**స్వాధీనతా ప్రకటన**
(సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (ఇకముందు చట్టంగా పిలువబడుతుంది) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **కెనరా బ్యాంక్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు **తేది: 08.05.2024**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **ఋణగ్రహీత: శ్రీ జావీద్ షరీఫ్, తండ్రి: ఖాజా షరీఫ్,** 19-3-262/4/ఎ/2/1, జహానుమా, హైదరాబాద్-500053 మరియు **హామీదారు: శ్రీ మహ్మద్ యూసుఫ్ ఖాన్, తండ్రి: యావర్ మహమ్మద్ ఖాన్,** 8-15-120/20/1, మహమ్మదీయ కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి, హైదరాబాద్-500053 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **రూ. 10,23,107.43 (రూపాయలు పది లక్షల ఇరవై మూడు వేల నూట ఏడు మరియు పైసలు నలభై మూడు మాత్రమే)లను** నోటీసు సదరు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు ఋణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 8 & 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని **తేది: 13 ఆగస్టు, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **కెనరా బ్యాంక్** వారికి చెందిన **డిమాండ్ నోటీసు తేది: 08.05.2024లో** తెలిపిన బకాయి మొత్తము **రూ. 10,23,107.43 (రూపాయలు పది లక్షల ఇరవై మూడు వేల నూట ఏడు మరియు పైసలు నలభై మూడు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13(8)ని గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జహానుమా, వట్టేపల్లి, ఫాతిమా నగర్ వద్ద 245.11 చ॥గ॥లు లేదా 205.04 చ॥మీ॥ల (25.23 చ॥గ॥ల కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణములో, 3592 చ॥అ॥లు (గ్రాస్ బిల్టప్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్-వాణిజ్య సముదాయము-992 చ॥అ॥లు + గ్రౌండ్ ఫ్లోర్-నివాస సముదాయము-800 చ॥అ॥లు + మొదటి అంతస్తు-నివాస సముదాయము-1800 చ॥అ॥లు) కలిగిన ఆర్‌సిసి నిర్మాణము గ్రౌండ్ ఫ్లోర్+ మొదటి అంతస్తు కలిగిన నివాస గృహము డోర్ నెం. 19-3-262/4/ఎ/2 మరియు 19-3-262/4/ఎ/2/1 (కొత్తది) 19-3-262/6 (పాతది) గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నెం. 19-3-262/4/బి/1 మరియు కామన్ ప్యాసేజ్, **దక్షిణం:** పొరుగువారి ఇం.నెం. 19-3-262/5, **తూర్పు:** రోడ్డు, **పడమర:** థర్డ్ పార్టీకి చెందిన ఇంటి భాగము.

తేది: 13.08.2024, ప్రదేశము: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## అపార్ట్మెంట్‌లలో చెత్త సేకరణకు
# డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 16 (నినాదం న్యూస్):** అపార్ట్మెంట్‌లలో డోర్ టూ డోర్ తిరగకుండా ఒక చోట డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేస్తే చెత్త సేకరణ సులభతరం అవుతుం దని, అందుకోసం తార్నాక డివిజన్‌లోని అపార్ట్మెంట్ అసోసి యేషన్ వారిని సంప్రదించి బిన్ ఏర్పాటు చేసుకోవాలని అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ వారికి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... అపార్ట్మెంట్‌లలో చెత్త సేకరణ వివిధ కారణాల వలన పూర్తి స్థాయిలో స్వచ్ఛ ఆటోలో వేయడం లేనందున అక్కడ తడి, పొడిచెత్తను వేయడానికి బిన్‌లను ఏర్పాటు చేసుకున్న పక్షంలో అ బిన్‌లలో వేసిన చెత్తను స్వచ్ఛ ఆటో తీసుకొని పోవుటకు సులభతరం అవుతుందని డిప్యూటీ మేయర్ తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ల వద్ద చెత్త వేయకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## రైలు కిందపడి ఒకరికి గాయాలు



**కాగజ్ నగర్ ఆగస్టు 16 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రైలు నుంచి పడి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి .రైల్వే పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి .హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ఎక్స్ప్రెస్ రైల్లో ప్రయాణిస్తున్న ప్రశాంత్(40) ప్రమాదవశాత్తు రైలు కింద పడ్డారు. రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన రైల్వే పోలీసులు ప్రశాంత్ ను వైద్య పరీక్షలు నిమిత్తం కాగజ్నగర్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ తరలించారు .ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## మానవాళిపై స్లో పాయిజన్‌లా
# గుట్కా మహమ్మారి

- పైకి నిషేధం.. తెరవెనుక సరఫరా
- విచ్చలవిడిగా విక్రయాలు, యథేచ్ఛగా వ్యాపారం
- గుట్కా కాసురులకు.. కాసుల కనక వర్షం
- కోట్లలో దందా.. చట్టరీత చర్యలేవి..!



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు16 (నినాదంన్యూస్):** గుట్కాపై నిషేధం ఉన్నా అవి చాక్లెట్లకన్నా సులభంగా దొరుకు తుంది. గుట్కా అంటే ఓ చిన్న ప్యాకెట్. అందులో 10 గ్రాముల పలుకులు మాత్రమే కాదు. అది ఎంత ప్రమాదం అంటే అందులో ఆర్యానట్, స్లాకుడ్ లైం, పారపిన్ పాటు కొన్ని వేల రసాయనాలు ఉంటాయి. గుట్కాలో నైట్రిక్ ఆస్పైడ్ అనే పదార్థం కలువుతారు 40కి పైగా కాన్సర్ తెచ్చే కారకాలుంటాయి. ఈ రసాయనాలు ఆకలిని చంపేస్తుంది నిద్రపట్టనివ్వడు. ఒక్కొక్కరు గుట్కాకు బానిసై ఏ పని చేయలేక పోతున్నారు. గుట్కా తినడం వల్ల పెదాలు, నాలుక, నోటి క్యాన్సర్, అన్నవాహిక, కిడ్నీలు పాడవుతాయి. గుట్కా ప్రమాదం అని తెలిసిన ఎందుకు దానిని తయారు చేస్తున్నారు. ఎందుకు అమ్ముతున్నారు. నిషేధం విధించిన వస్తువు ఎక్కడ కనిపించకూడదు కదా మరి గల్లీ గల్లీలలో ఎలా దొరుకుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మానవాళిని పట్టి పీడిస్తున్న ఈ మహమ్మారి పట్ల అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అమ్మొద్దు తినొద్దు అని చెప్పే బదులు దాని ఉత్పత్తిని అడ్డుకునే బాధ్యత అధికారులకు లేదా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాణాంతకమని ప్రచారం చేస్తున్న గుట్కా వ్యాపారం మాత్రం ఆగడం లేదు. మానవాళిపై గుట్కా మహ మ్మారి పంజా విసురుతుంది. నిషేధం ఉన్నా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడు పువ్వులు ఆరుకా యలుగా అమ్మకాలు జరుగుతు న్నాయి. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా సాగుతున్న దందాలపై నిఘా కొరవడిన తీరే అక్కడక్కడ పట్టుబడుతున్న గుట్కా నిలువలే నిదర్శనం. పొగాకు ఉత్పత్తుల నిషేదం కొందరిపై కాసుల కనక వర్షం కురిపిస్తోంది. ఆంక్షలు పేరుతో అమాంతం రేట్లుపెంచి వ్యాపారులు సొమ్ము చేసుకుంటుండగా కట్టడి పేరుతో కొందరు ఖాకీలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. జీఎస్టి చెల్లిస్తున్నందున తమ వ్యాపారం లీగలే అన్న రీతిలో వ్యాపారులు గుట్కా వ్యాపారాన్ని విస్తరిస్తుండటంతో ఇదే సాకుగా పోలీసులు సైతం చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. గుట్కా నిషేదంపై కోర్టుల్లో కేసులు కూడా ఉన్న నేపథ్యంలో తీర్పు వచ్చే వరకూ అధికారులు పట్టించుకోరు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవల ఓ మండల కేంద్రంలో మూడు జిల్లాల గుట్కా డాన్ భారీ



నిషేధిత గుట్కా సరఫరా చేస్తున్న ఒక వాహనాన్ని పోలీసులకు పట్టుబడడం తో ఆ వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి ఎవరు చూడకుండా స్టేషన్ వెనకాల రహస్యంగా పార్కింగ్ చేసి వదిలేయడంపై అధికారుల కనుసైగల్లోనే అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఓ వైపు నిషేధం .. మరోవైపు అమ్మకాలు..**

నిషేధిత గుట్కా విచ్చలవిడిగా రేట్లు పెంచి విక్రయాలు జోరుగా సాగుతోంది. ఇదంతా గమనిస్తున్న పోలీసులు ఈనెల 20 వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కొరకు వేచి చూస్తున్నట్లు కనబడుతోంది. అయితే ఇప్పటివరకు రూ. వందల కోట్ల వ్యాపారంతో ఈ గుట్కా దందా విస్తరిస్తూ పోలీసులు చూస్తూ ఊరుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు హడావుడి చేసిన పోలీసులు ఇప్పుడు సైలెంట్ గా ఉండడం వెనక అధికారుల కనుసైగల్లోనే అన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఈనెల 20 తర్వాత అందరూ చేతులు కలిపి ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తారా లేదా వ్యాపారస్తులపై చట్టరిత్య చర్య తీసుకుంటారా లేదా అన్నది వేచిచూడాల్సి ఉంది.

## ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు
# మెరుగైన వైద్యసేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి ఆగస్టు 16 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు,ఫార్మసీ, ఆసుపత్రి ఆవరణ,రిజిస్టర్ లను నిశితంగా పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న సేవలపై రోగులను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారు లతో మాట్లాడుతు ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ ఆరోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు,వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని,డెంగ్యూ,చికెన్ గున్యా,మలేరియా,ఇతర విష జ్వరాల నియంత్రణ కొరకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు వైద్యసేవలు అందించాలని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని, వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,దోమల వృద్ధిని నియంత్రించేందుకు తీసుకోవలసిన చర్యలను వివరించాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజల పట్ల స్నేహభావంతో వ్యవహరిం చాలని,అదేవిధంగా మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.ఆయన వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# వానర సైన్యంతో భయం..భయం..!

- ఇండ్లలో చొరబడి సామగ్రి ధ్వంసం.. హడలెత్తిపోతున్న ప్రజలు
- అనంతగిరి మండలం వెంకట్రాంపురం, త్రిపురవరం, ఖానాపురం, అనంతగిరి గ్రామాలలో తీవ్రమైన కోతుల బెడద...
- నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్



**కోదాడ,ఆగస్టు 16(నినాదం న్యూస్):** అడవులలో ఉండాల్సిన కోతులు జనావాసాలలోకి గుంపులుగా ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలను భయాభ్రాంతులకు గురిచేస్తూ హడలెత్తి స్తున్నాయి. ఆకలితో అలమటిస్తూ ఊర్లో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. అనంతగిరి మండల వ్యాప్తంగా కోతుల బెడద తీవ్రంగా ఉన్నది. మరి ముఖ్యంగా అనంతగిరి మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని వెంకటాపురం, ఖానాపురం, త్రిపురవరం, ఇండ్లలోకి చేరి వంట సామగ్రి, దుస్తులు, ఆహార పదార్థాలు చిందర వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.పలుమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతి సంచుల్లో ఏదైనా తీసుకొని వీధుల్లో నడుస్తున్న వారి పైన దాడి చేసి గాయ పరచుతున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి కోతుల బెడదకు నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**కోతుల నివారణకు పట్టింపేది?**

అడవుల్లో కోతులకు సరైన ఆహారం దొరకపోవడంతో గ్రామాలకు వస్తున్నాయి. వాటిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఉంటాయి. వారికి ఒక్కో కోతికి కొంత డబ్బును పంచాయతీ అధికారులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ, వీటిపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

# కలకత్తాలో వైద్య విద్యార్థినిపై దాడి అమానుషం

- నేషనల్ ఐఎంఏ ఆదేశాల మేరకు నేడు వైద్య సేవలు బంద్.
- ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్.



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం న్యూస్):** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు నేడు హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతంలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్య సేవలు నిలిపి వేస్తున్నట్లు ఐఎంఏ హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కలకత్తాలో వైద్య విద్యార్థిపై జరిగిన పాశవిక దాడికి నిరసనగా ఐఎంఏ శనివారం ఉదయం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో జరిగిన నిర్భయ ఘటన ఇప్పుడిప్పుడే మరిచి పోతున్న తరుణంలో ఒక వైద్య విద్యార్థినిపై ఒక కామాంధుడు దాడి జరిపిన ఘటన బాధాకరమని ఆయన అన్నారు. నిరుపేదలకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య వృత్తిని దైవంగా భావించి విద్యను అభ్యసిస్తున్న ఆమెపై దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపి వేస్తున్నామని దేనికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. 24 గంటల సమయంలో అత్యవసర సేవలకు మినహాయింపు ఉంటుందని ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఎన్ఎండీసీలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## దేశ నిర్మాణం, స్వయం సమృద్ధ దేశం పట్ల నిబద్ధత చాటుకున్న ఎన్ఎండీసీ

**హైదరాబాద్, (నినాదం న్యూస్):** భారతదేశంలో అతిపెద్ద ఇనుప ఖనిజ ఉత్పత్తిదారు మరియు నవరత్న మైనింగ్ సంస్థ ఐన ఎన్ఎండీసీ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. హైదరాబాద్‌లోని కంపెనీ ప్రధాన కార్యాలయంతో పాటు, అన్ని ప్రాజెక్ట్ సైట్‌లలో జాతీయ జెండాను ఎగురవేశారు. హైదరాబాద్‌లోని కార్పొరేట్ కార్యాలయంలో అమితవ ముఖర్జీ (అదనపు ఛార్జ్ సీఎండీ) త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, డైరెక్టర్ (టెక్నికల్), పర్సనల్ (అదనపు ఛార్జ్) బి. విశ్వనాథ్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌బీ జైలాబుద్దీన్, ప్రధాన కార్యాలయంలో సీనియర్ ఉద్యోగి ఇతర ఉన్నతాధి కారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖర్జీ మాట్లాడుతూ, దేశం మౌలిక సదుపా యాల అవసరాలను తీర్చడం కోసం ఖనిజాన్ని సరఫరా చేయడం అనే బాధ్యతను నిర్వర్తించడం ఎన్ఎండీసీకి గర్వకారణం అన్నారు. ఇది భారతదేశం పురోగతికి తమ నిరంతర నిబద్ధతను



సూచిస్తుందని పేర్కొన్నారు. తమ నిరంతర సంకల్పం దేశంలో 45 మిలియన్ టన్నుల మైలురాయిని అధిగమించిన మొదటి మైనింగ్ కంపెనీగా ఎన్ఎండీసీని నిలిపిందన్నారు. దృఢమైన నిశ్చయంతో గత ఆరు దశాబ్దాలలో సాధించిన దానిని రాబోయే ఐదేళ్లలో సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. ఉత్పత్తిని 50 మిలియన్ టన్నుల నుండి 100 మిలియన్ టన్నులకు పెంచామన్నారు. బలమైన మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు, ఎన్ఎండీసీ స్టీల్ ప్లాంట్‌లో ఉన్న 1 మిలియన్ టన్నుల లిక్విడ్ స్టీల్, 1.5 మిలియన్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి నిల్వలు భారతదేశం కోసం తాము నిర్మించిన ఆధునిక అద్భుతానికి నిదర్శనమన్నారు. ఎన్ఎండీసీ బాధ్యతాయుతమైన మైనింగ్ కీ, స్థిరత్వానికీ అంకితం చేయబడిందన సంస్థ అన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఆగస్టు 11, ఆదివారం హైదరాబాద్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన హిందూ చెస్ టోర్నమెంట్ మూడవ ఎడిషన్ విజేతలను సీఎండీ



సత్కరించారు. ఈ కార్యక్రమంలో 110 పాఠశాలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీఎండీ, డైరెక్టర్ టెక్నికల్, సీవీఓ, ప్రెసిడెంట్ మినరల్ ఈవ్స్ క్లబ్ హైదరాబాద్ పదాధికారులు ఉద్యోగులు మరియు అసోసియేట్‌ల కోసం నిర్వహించిన ఇంటర్నల్ గేమ్‌ల విజేతలను కూడా సత్కరించారు.

## సంపాదకీయం

# దేశ సమస్యలపై చిత్తశుద్ధి ఏదీ !

దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రధానికి అవగాహన లేనట్లుగా ఉంది. లేదా..కావాలనే వాటిని పట్టించుకోవడం లేదా.. అన్నది అర్థం కావడం లేదు. ప్రధాని మోడీ ఎర్రకోట వేదికగా చేసిన ప్రకటనలపై విమర్శలు ఎలా ఉన్నా.....దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలపై ప్రధాని మోడీ ఎక్కడా తన ప్రసంగంలో ప్రకటించలేదు. ఇంట్లో ఈగల మోత ..బయట పల్లకి మోత అన్న చందంగా మోడీ తీరు ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించరు. ప్రస్తావించరు. చెబితే వినరు అన్న చందంగా మోడీ పదేళ్ళ పాలన సాగింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై ప్రస్తావనా లేదు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నాయి. లక్ష్యం ఉండాల్సిందే. కానీ గత పదేళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరిగింది..కొనుగోలు శక్తి పెరిగిందా లేదా అన్న చర్చ చేయడం లేదు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉత్తరాదిలో అతలాకుతలం చేసిన వరదలు, కొండచరియలు విరిగి పోవడం, మణిపూర్‌లో ఊచకోతలు, ధరల పెరుగుదల,నిరుద్యోగం, ఆర్థికమాంద్యం కోసం తీసుకునే చర్యల గురించి ప్రస్తావించ లేదు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ఏటా మాట్లాడుతూ ప్రస్తావించిన అంశాలు ఏవీ అమలు కావడంలేదు. ఇప్పుడు కొత్తగా మరో 25 ఏళ్ల దార్శనికత గురించి చెబితే ప్రజలు నమ్ముతారా అన్నది ఆలోచించడం లేదు. ధరల పెరుగుదల, రూపాయి పతనం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం ఇప్పుడు దేశాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతింటోందన్న ఆర్థిక నిపుణుల హెచ్చరికలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక కావాలి. ప్రధాని మోడీ ఈ విషయాలపై ఎక్కడా మాట్లాడడం లేదు. ఎర్రకోట ప్రసంగంలోనూ వీటి గురించి ప్రస్తావించలేదు. వీటిని ఎలా అధిగమించ బోతున్నారో కూడా చెప్పడంలేదు. గతంలో చెప్పిన వాగ్దానాలేవీ అమలుకాలేదు. తన ప్రభుత్వం సాధించిన విజయాలను,చేపట్టిన సంక్షేమ పథకాలను, సంస్కరణలను ఎంతగొప్పగా చెప్పినా పొయ్యిలో పిల్లి లేవని కుటుంబాలు కోకొల్లలు. ఇన్ని చెప్పిన ప్రధాని మోడీ మన రూపాయికి శస్త్ర చికిత్స చేసే విషయాన్ని మరచి పోయారు. రూపాయి రోజురోజుకూ చిక్కి శల్యమవుతున్నా ప్రస్తావించడంలేదు. రూపాయి విలువ పెరగ లేదు సరికదా మరింత దిగజారుతున్నా పట్టుకుని నిలపాలన్న తపన కానరావడం లేదు. కనీసం దానిని తాను అధికారం చేపట్టిన నాటి స్థాయికి తీసుకుని వద్దామన్న ప్రయత్నం కూడా చేయడం లేదు. ఈ మాంద్యాన్ని గమనించి అడుగులు వేద్దామన్న చిత్తశుద్ధి కానరావడం లేదు.అందుకే మోడీ ఎర్రకోట ప్రసంగం పై ఎక్కడా ఆసక్తి గానీ, ఆయన పిలుపుపై స్పందన గానీ కానరావడం లేదు. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు, విదేశాల నుంచి నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి తొలినాళ్ల హామీలను ఇప్పుడు ఎక్కడా ప్రస్తావించడం లేదు. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగంపైనా ప్రధాని పెదవి విప్పడంలేదు. ఇలా సమస్యలు వెన్నాడుతున్నా.. ప్రజలను పట్టించుకోకుండా మరోమారు ఓటేశారు. ఓ రకంగా సుతిమెత్తగా హెచ్చరించారు. సీట్ల సంఖ్య తగ్గించి తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. అయినా ఆయన ఆలోచన ధోరణి మారడం లేదు. వంచనలతో పాలన చేయలేమని మోడీతో పాటు,రాష్ట్రాల సిఎంలు కూడా గుర్తించాలి. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, జీఎస్టీలతో నిలువుదోపిడి చేస్తున్న తీరుపై స్పష్టత లేకుండా ఎంతకాలం మోసం చేస్తారు. అచ్ఛేదిన్ వాగ్దానం చేసి మరచిపోతే ఎలా అన్నది మోడీ గుర్తు చేసుకోవాలి. పాలకులు తాముచేసిన వాగ్దానాలపై కసరత్తు చేయకుండా మరింతగా ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎలా అన్నది మననం చేసుకోవాలి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.. అమృత్ కాల్, ఆజాదీకా అమృత్ మహోత్సవం ఇలా నినాదాలతో ప్రజల కడుపులు నిండవని గుర్తించాలి. అందుకేనేమో కొత్తగా వికసిత భారత్ లక్ష్యాన్ని ప్రకటించారు. 2047 నాటికి వికసిత భారత్ కావాలన్న ఆకాంక్షను తెలియ చేశారు. ఇలా ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టడం వల్ల దేశం పురోగమించదని గుర్తించడం లేదు. అవరోధాలను, అవకాశాలను పారదర్శకంగా చర్చించి, భవిష్యత్ మార్గాన్ని సూచించడం విజ్ఞత అవుతుంది. కానీ సమస్యలను ముందు పెట్టుకుని వాటిని లేనట్లుగా చూపడం మోసం అవుతుంది. దేశ ఆర్థిక పరిస్థితి గతంలో ఓమారు దిగజారిన వేళ అప్పట్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి నరసింహారావు నడుం బిగించి చక్కదిద్ది, ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పడిపోతున్న రూపాయిని పట్టుకుని లేపారు. విదేశీమారక నిల్వలను నిలబెట్టారు. ఇప్పుడలాంటి చొరవ కానీ, దక్షత కానీ పాలకలుకు లేకుండా పోయింది. అనుత్పాదక రంగాలకు నిధులను వేలం వెర్రిగా ఖర్చు చేస్తూ పోవడం, దిగుమతులు పెంచడం వంటి చర్యలు దేశీయంగా ఆర్థికరంగాన్ని దెబ్బతీస్తూ వస్తోంది. ఉచిత పథకాలకు మంగళం పాడాల్సింది పోయి వాటిని పెంచుతున్నారు. ఈ విషయంలో రాష్ట్రాలు విచ్చలవిడిగా నిధులను దుర్వినియోగం చేస్తున్నాయి. దీనిని అర్థం చేసుకోని పాలకుల కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. ఇలాగే ఎపి, తెలంగాణలు దారుణంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయాయి. అయినా ఉచిత పథకాలను మానడం లేదు. పన్నులు వేయడం లేదంటూనే పరోక్షంగా పన్నులు వసూళ్లు చేస్తున్నారు. తాజాగా మరోమారు ఇలాంటి భయాలు వస్తున్న వేళ కేంద్రం దిద్దుబాటు చర్యలు పూనుకోకుండా నినాదాలకే పరిమితం కావడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం కాక మరోటి కాదు. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం ఎక్కువ మొత్తాలను పొదుపు చేసి, ఆ నిధులను పెట్టుబడులుగా ఉపయోగించి, వస్తుసేవల ఉత్పత్తినీ, ఎగుమతులనూ వృద్ధి చేసినప్పుడు మాత్రమే స్థిరమైన ప్రగతిని సాధించగలం. దిగుమతులను తగ్గిస్తూ పోతూ, ఎగుమతలుపై దృష్టి పెట్టాలి. అనవసర వస్తువులను అదేపనిగా దిగుమతి చేసుకోవడం తగ్గించాలి. ఇబ్బడిముబ్బడిగా ప్రపంచ మార్కెట్ మనపై పెత్తనం చేయకుండా చూసుకోవాలి. ఇవన్నీ మరచి ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎంతకాలం అయినా భారత్ పురోగతి సాధించదు. నిజానికి చిత్తశుద్దితో సమస్య పరిష్కారినిక కృషి చేసివుంటే ఈ దశాబ్ద కాలంలో ఎంతో ప్రగతి సాధించేవాళ్లం. ఇప్పటికైనా ప్రజలు కళ్లు తెరవాలి. పాలకుల కళ్లు తెరిపించేలా చేయాలి.

# రూపాయికి శస్త్ర చికిత్స చేసేదెలా



### దిగుమతుల భారం తగ్గిస్తేనే ఫలితం

### రూపాయి బలహీనంతో భారంగా విదేశీ విద్య

ముంబై, నినాదం:

రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2014 ఆగస్టు 14న డాలర్‌కు 61.05 పైసలు. ఈ పదేళ్లలో అది ఇప్పుడు రూ.83 నుంచి 84 మధ్యకి చేరుకుంది. ఇదొక్కటి చాలు మనమెంతగా ఆర్థికంగా చితికి పోయామో చెప్పడానికి. రూపాయి బలపడిరదంటే మన ఎగుమతులు పెరిగాయని అర్థం చేసుకోవచ్చు. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకు పోతున్నాయి. ఇదంతా కేవలం దిగుమతుల ప్రభావం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మోడీ సాధించిన ఆర్థిక ప్రగతి ఎలా ఉన్నా రూపాయిని మాత్రం పట్టుకోలేకపోతున్నారు. నిజంగా రూపాయికి శస్త్రచికిత్స చేసే కార్యాక్రమాలు కానరావడం లేదు. మనవాళ్లను అమెరికా పంపించాలంటేనే భయం వెన్నాడుతోంది. చదువుకునేందుకు వెళ్లే పిల్లలకు రూపాయలను బస్తాల్లో పంపినా అక్కడ పిడికెడు డాలర్లు రావడం లేదని వాపోతున్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి దిగజారిపోయి రూపాయి విలపిస్తుండగా, నిత్యావ సరాల ధరలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న తీరు ఎక్కడా ప్రధాని మోడీ ప్రసంగంలో కానరావడం లేదు. 1947లో రూపాయి విలువ డాలర్‌తో సమానం. అంటే ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో మనం బాగా అభివృద్ధి సాధించామని ఈ రకంగా పోల్చుకోవాలేమో. డాలర్‌తో రూపాయి మారకం దారుణంగా మారింది. అమెరికా, టర్కీల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో టర్కీ కరెన్సీ అయిన లిరా ఒడిదుడుకుల కు గురికావడంతోనే ఇంతటి పెను మార్పులని అప్పట్లో ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్ జైట్లీ సెలవిచ్చారు. అంటే ప్రపంచంలో ఏ దేశంలో ఏ ఉపద్రవం వచ్చినా మన రూపాయి తట్టుకుని నిలబడేంత బలంగా లేదు. ఇంతటి బలహీనమైన రూపాయి ఎప్పుడు బలపడుతుందా అన్నదే అనుమానం. సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు వచ్చాక ద్రవ్యమారక రేట్లతో ప్రజా జీవనం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన చమురు ధరలకు నిర్ణయాత్మకమవుతోంది. రూపాయి మారకం విలువ పడిపోతోందని 2014 ఎన్నికలకు ముందు మోడీ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఇప్పుడు మోడీ వికసిత భారత్ ప్రకటించారు.

అయితే రూపాయికి శస్త్రచికిత్స చేయకుండా దీనిని సాధించడం దుస్సాధ్యం. ఇది సాధిస్తే ప్రజలు ఎవరికి వారు ఆర్థికంగా ఎదగలరు. ఎవరి



ఆరోగ్యం వారు చూసుకోగలరు. దివంగత ప్రధాని పివి నరసింహారావు మాత్రమే ఇలాంటి దార్శనికతను ప్రదర్శించారు. ఆయన తీసుకున్న సాహసోపేత సంస్కరణలే ఇప్పటికీ మనకు రక్షగా నిలిచాయి. ప్రధాని మోడీ ఇప్పుడు ఈ దిశగా దృష్టి సారించాలి. కఠిన పరిశ్రమ చేయాలి. పివి`మన్మోహన్ ద్వయం తెచ్చిన ఐఎంఎఫ్`ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలనే వాజ్‌పేయ్ ప్రభుత్వం అమలు చేసింది. అలాగే మన్మోహన్ సర్కారు బాటలోనే మోడీ ప్రభుత్వం నడుస్తోంది. కాబట్టి ఆ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప నిజంగా మాత్రం కాదు. రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగి రూపాయిని నిలబెట్టాల్సి ఉందని చాలామంది సూచిస్తున్నారు. 80శాతం చమురు ఎలాగూ దిగుమతి చేసుకొనేదే కనుక, క్రూడాయిల్ ధర పెరిగి, దేశీయ మార్కెట్‌లో పెట్రో ఉత్పత్తుల రేట్లు మరింత హెచ్చి నిత్యావసర, వినియోగ వస్తువులు ఖరీదు కాక తప్పదు. ఉక్రెయిన్ యుద్ధంతో చమురు లభ్యత మరింత తగ్గి కొత్త కష్టాలు తెచ్చి పెట్టిందన్న ఆందోళనా ఉంది. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఆర్‌బిఐ కష్టాలు పడుతున్న తరుణంలోనే రూపాయి మరింతగా కృశించి పోతున్నది. రూపాయిని కాపాడటానికి రిజర్వుబ్యాంకు వద్ద అనేక మార్గాలు ఉండివుంటాయని, తగిన సమయంలో నిర్ణయాలు చేస్తుందని ఆర్థిక నిపుణులు హామీ ఇస్తున్నప్పటికీ, ఈ దుస్థితి ఎంతకాలం కొనసాగుతుందన్నది అర్థంకాని ప్రశ్న. రిజర్వుబ్యాంకు చర్యలు సామాన్యుడికి ఉపశమనం ఇవ్వలేని కాలం కూడా దాపురించవచ్చు. రూపాయి బలహీనతలను గుర్తించి తగు శస్త్ర చికిత్సలకు దిగాలి. లేకుంటే ఆర్థిక ద్రవ్యోల్బణం,ధరల స్వారీ పెరగగలదు. పెద్దనోట్ల రద్దు వంటిచర్యల కారణంగానే ఆర్థిక సంక్షోభం ఉత్పన్న మైందన్న వాదన ఇప్పటికీ ఉంది. ఎందుకంటే ఆనాటి నుంచి నేటి వరకు ఆర్థికరంగం తిరోమనంలోనే ఉంది.

తన అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ మోదీ ప్రభుత్వం రిజర్వుబ్యాంకును నోరులేని దానిగా మార్చి వేసిందని విపక్షాలు అంటున్నాయి. ఆర్థిక రంగంలో కొత్త ఉత్పాతాలను తట్టుకొని నిలబడగల స్థితిలో ప్రజలు లేరు. ద్రవ్యోల్బణం అదుపు తప్పితే మరిన్ని కష్టాలు తప్పవు. బ్యాంకు వడ్డీరేట్లు పెరగడం, రుణాలమీద ప్రభావం వంటి సమస్యలు కూడా అనేకం. రూపాయి పతనమవుతున్నందున పెట్టుబడిదారులు డాలర్ సురక్షిత మైనదిగా భావించడంతో విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా తరిగి పోతున్నాయి. డాలర్ విలువ కారణంగా వాణిజ్యలోటు హెచ్చుతూ ఐదేళ్ళ గరిష్టానికి చేరింది. రూపాయి విలువ తగ్గుదలతో ఎగుమతులకు మేలు జరగవచ్చని కొందరంటున్నారు. అయితే ఇప్పటికే అమెరికా, ఐరోపా మార్కెట్లలో విధించిన నిబంధనలవల్ల వాటికి ముప్పు ఏర్పడిన వాస్తవాన్ని విస్మరించరాదు. అంతేగాక దిగుమతుల భారం వల్ల ఆర్థిక వ్యవస్థకు కలిగే నష్టాన్ని గుర్తించాలి. డాలర్లు మన దేశం నుంచి తరలి పోకుండా పరిమితం చేయడానికి విలాస వస్తువుల విచ్చలవిడి దిగుమతులపై ఆంక్షలు విధించడం అవసరం అన్న భావనా ఉంది. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ఆర్థిక విధానాల వైపు ఇప్పటికైనా మళ్లాల్సి ఉంది.భారతీయ రిజర్వుబ్యాంకు జోక్యం పూర్తిస్థాయిలో లేనందునే రూపాయి ఇంతగా ఉన్నదని కొందరి వాదన. రూపాయి పతనం ఐటీ, ఎగుమతులు ఇత్యాది రంగాలకు మేలుచేస్తుందని అంటున్నారు కానీ, సామాన్యుడిపై ధరాఘాతం తప్పడం లేదు. దిగుమతి చేసుకొనే ఉత్పత్తుల ధరలు పెరిగిపోతున్నాయి. ఎగుమతులు, దిగుమతులను విశ్లేషించాలి. తాము తీసుకుంటున్న నిర్ణయాలు ఫలితం ఇవ్వడం లేదని గుర్తించి అందుకు కారణాలు విశ్లేషించాలి. చమురు దిగుమతులే మన కొంప ముంచుతు న్నాయని ఆర్థికవేత్తలతో సహా ప్రభుత్వాలు కూడా అంటున్నాయి. విపరీతంగా పెరిగిన చమురు ధరల కారణంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు కరగి పోతున్నాయి. అంతేగాకుండా రూపాయి మారకవిలువ దిగజారిపోతోందని అంటున్నారు.





### విప్లవాత్మక జీఎస్టీపై
# పునరాలోచన ఏదీ ?


### ఈ భారాలపై ఎక్కడ మొర పెట్టుకోవాలి
### ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ విధించడం ఎంతకాలం
### మధ్యతరగతి ప్రజలకు భారంగా సొంతింటి కల

న్యూఢిల్లీ, నినాదం:

భారత్ లాంటి దేశాల్లో పన్నులు సరళీకృతంగా ఉండాలి. ఒకే పన్ను విధానం అంటూ జీఎస్టీని తీసుకుని వచ్చినా పన్నుల భారాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించడం లేదు. ప్రతి పనికి జీఎస్టీని విధించడం దారుణం కాక మరోటి కాదు. హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, బీమా మొత్తాలపై జీఎస్టీ విధించడం దారుణం కాక మరోటి కాదు. దీనిపై ఇటీవల పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చినా ఆర్థికమంత్రి చెప్పిన సమాధానం ప్రజలను అవమానించేదిగా ఉంది. దీనిని ప్రస్తావించిన కేంద్రమంత్రి నితిని గడ్కరీని కూడా నిర్మలా సీతరామన్ అవమానించారు. ఒక్కరు ప్రస్తావించిన అంశాన్ని 200మంది పట్టుకుని సాగదీసారని తన తలబిరుసు సమాధానంతో చెప్పారు. పెట్రో ధరలపై జీఎస్టీ విధించడం లేదు. గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేశారు. ప్రజలు కడుతున్న పన్నులతో పాలకులు రాజ్యాలు ఏలుతున్నారు. తమ సుఖాలకు ఖర్చు చేస్తున్నారు. పథకాల పేరుతో వంచన చేస్తున్నారు. నిజానికి జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి పరిమితం చేయాలి. పన్నుల పేరుతో ఎలా బాదుతున్నారో చర్చించాలి. ఇల్లు కొనాలంటే రకరకాలు పన్నుల రూపంలో బాదేస్తున్నారు. రిజస్ట్రేషన్లకు రాష్ట్రాలు లక్షల్లో వసూలు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇలా రకరకాల పన్నులపై చర్చించాలి. అవసరమైతే పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించే ధైర్యం చేయాలి. బ్యాంకుల రుణ వితరణలో లక్ష కోట్ల రూపాయల తరుగుదల కనిపించిందని గతేడాది రిజర్వుబ్యాంకు వెల్లడిరచడం గమనిస్తే, గిరాకీ మందగించడం వల్లనే కొత్త పరిశ్రమలు, వ్యాపారాలను పెట్టడానికి రుణాలు తీసుకునేవారు కరవవుతున్నారని స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తరచూ మాంద్యానికి గురవుతూనే ఉంటుంది. అది సహజ పరిణామం కూడా. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఒక సరళ సూత్రాన్ని పాటించి విజయం సాధించాయి. భారత్ కూడా అలాంటి ఉద్దీపన విధానాన్ని చేపట్టాలి. కొన్ని రంగాలు తమ సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగించలేక పోయాయి. ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచితే ఆర్థిక వ్యవస్థలోకి ధన ప్రవాహం, దానితోపాటే గిరాకీ పెరిగి, పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకుంటాయి. దీనికి ఉద్దీపనలు ఇవ్వాలే తప్ప కొందరు కార్పోరేట్లకు రుణాలను మాఫీచేయడం, ఎగవేతదారుల రుణాలను మాఫీ చేయడం దేశ అభివృద్ధి కాదు. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే భాగ్యం కలిగిందని సంతోషపడుతున్న వేళ రూపాయితో పోల్చుకుంటే మనం ఎప్పటికీ బలహీనంగానే ఉంటున్నాం. బలహీన దేశాలైన సూడాన్ లాంటి దేశాల్లో మాత్రమే మనం బలవంతులం. 78ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ వెనక్కి తిరిగి చూస్తే మన ఆర్థిక ప్రగతి బలపడిరదా లేక బలహీన పడిరదా అన్నది రూపాయిని అడిగితే చెబుతుంది. ప్రధానంగా మనం రూపాయిని డాలర్‌తో పోలిస్తేనే మన బలం గురించి తెలుస్తుంది. డాలర్ మనకు అందనంతగా ఎదిగి పోతోంది. ఇది డాలర్ బలమో లేక మన రూపాయి బలహీనతో కానీ పాలకులు మాత్రం ఘనంగా అభివృద్ధి గురించి ఢంకా బజాయిస్తున్నారు. అంతెందుకు నోట్ల రద్దు జరగక ముందు ఉన్న 500 రూపాయల విలువ ఇప్పుడు పది వంద నోటుకు లేదంటే నమ్మగలమా? కానీ నమ్మాలి. ఆనాటి 500 నోటు ఇవాళ్టి వంద నోటు ఒకటే అన్న సంగతి బజారులో అడుగుపెడితే సామాన్యుడే చెబుతాడు. ప్రతి భారతీయుడికి ఇల్లు, విద్యుత్తు, గ్యాస్, నీరు, మరుగుదొడ్డి, నైపుణ్యాభి వృద్ధి, వైద్యం, బీమా వంటి సౌకర్యాలు అందాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పడం కాదు చేసి చూపాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది. అందుకు క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సమాచారం సేకరించాలి.

# చతుర్విధ ఫల పురుషార్థాలు

చతుర్విధ ఫల పురుషార్థాల గురించి మన సనాతన ధర్మం వివరించింది. ధర్మంగా అర్థం (ధనం) సంపాదించి, ధర్మంగానే కోరికలను తీర్చుకుంటూ మోక్షప్రాప్తి పొందమని చెప్పింది. విజయం సాధించడానికి పట్టుదల అవసరమే కాని అది మొండిపట్టుదల కాకూడదు. సాహసం అవసరమే కాని దుస్సాహసం కారాదు. ఆలోచన అవసరమే, దురాలోచనగా మారకూడదు. అవసరమైన చోట అణకువ, వినయం, విధేయత, మౌనం కూడా ఆయుధాలుగా మారాల్సి వస్తుంది. మూర్ఖుల సభలో ఒకేఒక పండితుడున్నప్పుడు, అతడు మౌనంగా ఉండటమే సమంజసం. ఒకవేళ ఏదైనా మాట్లాడినా, మూర్ఖులు లెక్కచేయక పోగా అవమానిస్తారు, అవహేళన చేస్తారు. వర్షరుతువులో చెరువుల దగ్గర కప్పల బెకబెకలే బాగా వినిపిస్తాయి. అటువంటి సమయంలో కోకిల తన పంచమస్వరం వినిపించక మౌనంగానే ఉంటుంది. ఆ ధ్వని కాలుష్యంలో తన స్వరం వినిపించక పోవడమే మంచిదనుకుని మిన్నకుంటుంది. అంతమాత్రంచేత అది ఓడినట్లు కాదుగదా! 'అనువుగాని చోట అధికులమనరాదు' అన్న వేమన పలుకులు అక్షరసత్యాలు.



### బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అనేది అబద్ధం

తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించింది
బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్:

బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని.. అలాంటి చర్చ బీజేపీ లో లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏమైనా మాట్లాడుకుంటునరేమో.. దాన్ని బట్టి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఉండొచ్చని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించిందని మండిపడ్డారు. పూర్తి స్థాయి లో రుణమాఫీ ఈ ప్రభుత్వం చేయలేదు.. ప్రజల్ని రైతుల్ని సీఎం మోసం చేశారని అన్నారు. హైడ్రా పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.



## స్వయం ఉపాధితో యువత రాణించాలి

**- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

**మహేశ్వరం,ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

ఉద్యోగుల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన తాజా టిఫిన్ సెంటర్‌ను టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నందు కుమార్ నాయకులు, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ...నాణ్యమైన అన్ని రకాల భోజన బండరాలు ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు రుచికరమైన భోజనాలను అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చెందలంటే మారుతున్న కాలానుగు ణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సభ్యులు సిబ్బంది యాక్టివ్ లీడర్స్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**మహేశ్వరం, ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన ఆయిల్ కృష్ణయ్య గౌడ్ శుక్రవారం మృతి చెందారు. గ్రామ బీ.ఆర్.ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ. 3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హైమవతి రామస్వామి బయ్యా యాదయ్య, బయ్యా నర్సింహా, చిల్కం చెంద్రయ్య, ఆయిల్ సుల్తాన్, కడ్తాల్ రామస్వామి, గుళ్ళ శేఖర్, గుండె శ్రీను, ఆయిల్ ఆంజనేయులు, తుడుం శ్రీరాములు, తుడుం శ్రీశైలం, ముదిగొండ ప్రశాంత్, ముదిగొండ వినోద్, ముదిగొండ సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్ళనాటి సమస్యలకు ఎల్లకాలం ఉండేలా పరిష్కారం

**- డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి**
**- కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్**



ప్రగతి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్

**కాప్రా /జవహర్ నగర్, ఆగస్టు 16:నినాదం న్యూస్**

ఏళ్ళనాటి సమస్యలకు... ఎల్లకాలం ఉండేలా పరిష్కారం చూపుతున్నానని, డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తున్నానని కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని 25వ డివిజన్‌లో కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో శుక్రవారం భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ డివిజన్ అంతటా ఎక్కడ చూసిన ప్రగతి పనులు పండుగలా సాగుతు న్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కోటేష్ గౌడ్, కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, గొడుగు వేణు, డివిజన్ అధ్యక్షుడు శేఖర్, కాలనీవాసులు అశోక్, రవియాదవ్, ఓంప్రకాష్, లక్ష్మి, సిద్దులు, ఉమా, మంగమ్మ, శివ, వినోద్, కవిత, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నీరో.. రామచంద్రా !

**- తాగునీటి కోసం గగోలు పెడుతున్న ప్రజలు**

**కొల్చారం ఆగస్టు 16 ( నినాదం న్యూస్)**

మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నెల రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు ఖాళీ బిందెలతో శుక్రవారం నిరసన చేపట్టారు. గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు పోస్తున్నప్పటికీ అవి సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే నీటీ సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరారు. త్రాగడానికి సైతం నీళు రావడంలేదని డబ్బులు వెచ్చించి తాగడానికి నీటిని కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. 'నీరో రామచంద్రా' అని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వ అధికారులు వారి మొర ఆలకించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రోజువారి అవసరాలకు నిరు దొరక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పిల్లలను పాఠశాలకు పంపాలంటే నీళ్ళు లేక స్నానాలు చేయించడం లేదన్నారు. సరైన వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులు ఎండిపోవడంతో గ్రామంలో నీటి నీటి ఎద్దడి ఏర్పడింది.. ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి ఆగస్టు 16( నినాదం న్యూస్)**

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ జిల్లా తూప్రాన్‌లో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లను పరిశీలించి వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైరల్ జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్న వ్యాధి గ్రస్థులు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు విధులలో అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వర్షాకాలంని దృష్టిలో పెట్టుకుని ప్రజలు కాచి చల్లార్చి నీరు తాగడంతో పాటు వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి సారించాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించాలని చెప్పారు . సామాజిక ఆరోగ్య కేంద్రంలో 46 వ్యాధిగ్రస్తులను పరిశీలించగా డెంగ్యూ, మలేరియా జ్వరాలు ఏ ఒక్కరికి లేవని 10 టైఫాయిడ్ కేసులు మాత్రమే కలవని వివరించారు. మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి ప్రజారోగ్య రక్షణ పై పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ రోగుల వివరాలను సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ద్వారా వాట్సప్ ఏర్పాటు చేసి మండల అభివృద్ధి అధికారులకు సమాచారం అందించినట్లయితే గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీ ఆశ, ఏఎన్ఎం, సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిసరాల పరిశుభ్రత సంతృప్తికరంగా ఉన్నాయని



తదుపరి లోటుపాట్లను సరిదిద్దుకోవడం గురించి మండల ప్రత్యేక అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత నీరు నిల్వ ఉండు ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చూసి నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో శానిటేషన్‌లో భాగంగా దోమల లార్వాలను నాశనం చేసేందుకు ఆయిల్ బాల్స్ వదలడంతోపాటు దోమల మందు పిచికారి చేసి తద్వారా వ్యాధులను నిర్మూలనకు చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉందని రోగులకు ఎటువంటి వ్యాధులు సోకిన సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను, అందించాలన్నారు. విష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలోని**

## అక్రమ డొనేషన్ల వసూళ్లపై విచారణ జరపాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు దోపిడీ చేసిన ఎమ్మెల్యే మల్లి రాజశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేసి విద్యార్థులందరికీ అడ్మిషన్లు ఇచ్చి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ డిమాండ్ చేశారు. కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల వేదిక విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా విద్యార్థినేతలకు కళాశాల యాజమాన్యానికి తోపులాట సహితం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎల్.మూర్తి, టి.నాగరాజు మాట్లాడుతూ ఏరోనాటికల్ ఇంజనీరింగ్,మల్లి లక్ష్మారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో డొనేషన్లు పేరుతో కోట్ల రూపాయలు మోసం చేసిన ఎంఎల్ఏ రాజశేఖర్ రెడ్డిను అరెస్టు చేయాలన్నారు. 250 మంది విద్యార్థుల నుంచి ఒక్కొక్కరు నుండి 14 లక్షల నుండి 16 లక్షల వరకు అక్రమ డొనేషన్ల పేరుతో 200 కోట్ల పైగా రూపాయలను రసీదులు లేకుండా ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యం వసూలు చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కళాశాలలకు కేవలం 320 మంది ఎంటెక్ కోర్స్ తీసుకోవడానికి అవకాశం ఉండగా 500 పైగా అడ్మిషన్లను తీసుకున్నారు. "బి" కేటగిరి సీట్ల నోటిఫికేషన్ రాకముందే విద్యార్థుల వద్ద నుండి అక్రమ పద్ధతిలో డొనేషన్ వసూలు చేసి సీట్లు ఇస్తామని యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు హామీ ఇచ్చిందనీ ఎస్ఎఫ్ఐ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. మూడవ పేజీ కౌన్సిలింగ్ చివరి రోజు విద్యార్థులకు సీట్లను కేటాయించక పోవడంతో డొనేషన్లు చెల్లించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు యాజమాన్యం నిలదీయడంతో చేసేదేమీ లేక సీట్లు ఇవ్వలేమని చేతులెత్తేయడం కళాశాల యాజమాన్యం అక్రమ సంపాదనకు నిదర్శనమని విమర్శించారు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని తప్పుడు పద్ధతిలో సీట్లు లేవని కావాలంటే డబ్బులు ఇస్తామని విద్యార్థులను బెదిరింపులకు గురిచేయడం ఎంతవరకు సమంజ చేస్తామని ప్రశ్నించారు. అన్యాయంగా నష్టపోయిన విద్యార్థులు




బీటెక్ చదవాలనుకుంటున్న వారి కళ కలగానే మిగిలిపోయే దుస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి తల్లిదండ్రులను మోసం చేసిన ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే మల్లి రాజశేఖర్ రెడ్డి పై చీటింగ్ కేసు నమోదు చేయాలని, నల్లధనాన్ని వసూలు చేసి ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా చట్టాన్ని ఉల్లంఘించిన కేసులో అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయకుంటే డబ్బులు తీసుకున్న విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ హెచ్చరిస్తుంది. ఈ అంశంపై ఉన్నత విద్యా మండలి జోక్యం చేసుకొని కళాశాలలో సీట్ల దందాపై డొనేషన్ల పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోకపోతే ఉన్నత విద్యా మండలి సైతం ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. కార్తీక్, రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భగత్, ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, నందీశ్వర్, కర్ణాకర్, శ్రీకాంత్, సాయిరాం, ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ బోనాల వేడుకలకు కోలన్ గోపాల్ రెడ్డికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిరిని అయినా డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, బాచుపల్లి ఇంద్రనగర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 18న ఆదివారం ఇంద్ర నగర్‌లో బోనాల పండగ సందర్భంగా వారి ఆద్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్,ఆలయ కమిటీ సభ్యులు,బాచుపల్లి ప్రాంత సీనియర్ నాయకులు,యువ నాయకులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ, సంపద వనాలను సందర్శించిన డిఆర్డిఓ



**కొల్చారం ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు కుల్చారం మండలంలో ఉపాధి హామీ ద్వారా పెంచుతున్న పండ్ల తోటల పెంపకాన్ని, అదేవిధంగా వెంకటాపూర్ గ్రామంలో సంపద వనాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా వెయ్యి ఎకరాలలో పండ్ల తోటలను పెంచడం లక్ష్యంగా ఏర్పాటు చేసుకోవడం వలన అందులో భాగంగానే శుక్రవారం ఉపాధిహామీ ద్వారా చెబుతున్న పండ్లతోటలను, ఫామ్‌లను, వ్యవసాయ అనుబంధ పనులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, సుదర్శన్,ఫీల్డ్ అసిస్టెంట్‌లు అంజయ్య,లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## కోస్గి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**కొడంగల్ ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గిలో నిర్మాణమైన 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నారాయణ పేట్ జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరుగుతూ ఆసుపత్రికి వస్తున్న రోగులు,వారికి అందిస్తున్న చికిత్సలకు సంబంధించిన అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ అనుదీప్ తో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న సమస్యల గురించి ఆరా తీయగా డాక్టర్ల కొరత ఉందని,మందుల కొరత ఉందని డాక్టర్ అనుదీప్ జాయింట్ కలెక్టర్ మయాంక్ మీట్టల్ కి వివరించారు.టైఫాయిడ్ కు సంబంధించిన రోగులు ఎక్కువగా వస్తున్నారని, డెంగ్యూ వంటి ఇతర ప్రమాదకరమైన రోగులు రావడం లేదని వివరించారు.

**డాక్టర్ల సంఖ్యను పెంచండి**

**- మన్నెబస్వరాజ యాదవ్**


50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా వైద్యసిబ్బంది లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదని, దీంతో రోగులు ప్రైవేటు ఆసుపత్రిలో చేరి అధిక డబ్బులు ఖర్చు చేసుకుంటున్నారనీ ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌తో బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నెబస్వరాజ అన్నారు. వీలైనంత త్వరగా వైద్యుల సంఖ్య పెంచాలని, రోగులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్, ఎంపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీకి కృషి చేసిన**

## మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు ధన్యవాదాలు

**- బంట్వారం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 నినాదం న్యూస్:**



బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామపంచాయతీగా ఏర్పాటు అవుతున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు బంట్వారం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెకు పరిపాలన సౌలభ్యం అందించడానికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదన్నారు. అందులో భాగంగా గతంలో మొదటి దఫాలో బంట్వారం మండలం నుండి బస్వాపూర్, మద్వాపూర్, సుల్తాన్ పూర్ గ్రామాలు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయని, సుపరిపాలన చేసుకుంటూ అభివృద్ధిలో ముందుకు ప్రయానిస్తున్నాయని, మండలంలో అనివార్య కారణాలవల్ల గ్రామపంచాయతీ కాలేనటువంటి మంగ్రాస్ పల్లి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ చొరవతో నియోజకవర్గంలో అనివార్య కారణాల వల్ల గ్రామపంచాయతీల కల కలగానే మిగిలిపోయిన మిగతా గ్రామాల ప్రజల ఆవేదనను అర్థం చేసుకొని అసెంబ్లీలో ఆ సమస్యను ప్రస్తావించగా ఆ నివేదికను అసెంబ్లీ ఆమోదంతో నేడు నూతన గ్రామ పంచాయతీల కళా సాకారమైందన్నారు. నియోజకవర్గ సమస్యలపై నిర్దిష్ట మైన ప్రణాళికతో అవకాశం వచ్చిన ప్రతిసారి అసెంబ్లీలో వికారాబాద్ ప్రజల గొంతును వినిపిస్తూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కృషిని ప్రజలు గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తు న్నారని అన్నారు. మండలంలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు పార్టీ తరఫున ధన్యవాదాలు అన్నారు.

### మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు ధన్యవాదాలు

**- ధారూర్ మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి**



ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కుర్దు గ్రామపంచాయతీగా ఏర్పాటు అవుతున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ సమస్యలపై నిర్దిష్టమైన ప్రణాళికతో అవకాశం వచ్చిన ప్రతిసారి అసెంబ్లీలో వికారాబాద్ ప్రజల గొంతును వినిపిస్తూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కృషిని ప్రజలు గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్



**కొల్చారం, 16 ఆగస్టు (నినాదం న్యూస్ ):-**

మండల కేంద్రమైన కౌడిపల్లి లో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు, ఐదు నుండి 9వ తరగతి వరకు గల (బ్యాక్ లాగ్ సీట్లు) ఖాళీ సీట్లను భర్తీ చేయుటకు అర్హత గల ఎస్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నామని పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ తల్లిదండ్రులను వెంట తీసుకుని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఆగస్టు 19/08/2024 తేదీన ఉదయం 9 గంటలకు కౌడిపల్లి లోని పాఠశాలకు హాజరు కావాలని కోరారు. ఈ బ్యాక్లాగ్ సీట్లు భర్తీ చేయుటకు మొదట వచ్చినవారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు.



మైనపల్లి హనుమంతరావు, కొలను హనుమంత రెడ్డి సమక్షంలో

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కావలి గణేష్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం పాల నా దక్షతకు ఆకర్షితులై చేరిన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేద ప్రజల కోసం రైతుల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, బొంగునూరి శ్రీనివాసరెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ఆకుల ప్రేమ్, కుమార్ యాదవ్, శివకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధిగా తాడూరి గగన్ కుమార్




**కాప్రా ఆగస్టు 16: నినాదం న్యూస్,**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధిగా తాడూరి గగన్ కుమార్ నియామకం అయ్యారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమ బోర్డు ఏర్పాటుకై గత ఆరు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఏకైక ఫోరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శుక్రవారం హైదరాబాద్ అల్వాల్‌లోని టీయుఎఫ్‌టీ వి,కార్యాలయంలో రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి ప్రతిపాదన మేరకు రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతలు 2018 నుండి నేటి వరకు నిర్వహిస్తు అన్ని కార్యక్రమాలలో తన వంతు కార్యక్రమము విజయవంతానికి కృషి చేస్తు ఉద్యమకారుల గళం వినిపిస్తున్న తాడూరి గగన్ కుమార్, కు అదనపు బాధ్యతలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధిగా నియమించిన్నట్లు నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇంద్ర కుమార్, టీయుఎఫ్, ఛానల్ ప్రతినిధి భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాంబాబు ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోమాటి కిరణ్ కుమార్, జిహెచ్ఎంసి కో-ఆర్డినేటర్ లక్ష్మణరావు, జాయింట్ కన్వీనర్ జగన్ యాదవ్, 1969 ఉద్యమకారుల కో- కన్వీనర్ శివకుమార్ నేత, పాల్గొన్నారు.

## జెఎన్ఎన్‌యుఆర్ఎమ్‌లో పాస్టర్‌పై దాడి

**- సూరారం మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దైవప్రసాద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలోని దైవకృపా ప్రార్ధనా మందిరం పాస్టర్ దైవప్రసాద్ పై కొంతమంది యువకులు గురువారం రాత్రి దాడి చేసి తీవ్రంగా కొట్టి చర్చి అద్దాలు పగులగొట్టి గందరగోళం సృష్టించారు. పాస్టర్ దైవప్రసాద్ సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాను, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు కల్లోజి రవికుమార్, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, మాజీ డిసిపి బాబురావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పాస్టర్ అధ్యక్షులు చిట్టి బాబు, జనరల్ సెక్రెటరీ సైమన్, నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు జపానియా, సెక్రటరీ దయానిధి మల్లారెడ్డి ఆసుపత్రికి చేరుకొని పాస్టర్ దైవప్రసాద్ ను పరామర్శించి దాడి వివరాలను తెలుసుకున్నారు. నియోజకవర్గం లో ఉన్న సేవకులు, ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన సేవకులు, క్రైస్తవ సోదరులు, సోదరీమణులు, దాడి జరిగిన మందిరమును, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాస్టర్ ను సందర్శించి దైవజనునికి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పినారు.

## ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి, ఆగస్టు 16 (నినాదం న్యూస్):**

కారేపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించిన ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డిను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో పోలీసు వారికి ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులకు సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం త్వరితగతిన పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఏసీపీను కలిసిన కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గూగులోతు సంతోష్, దేగల ఉపేందర్ యాదవ్, తోగర శ్రీను ఉన్నారు.

## పాఠశాలకు టీవీ బహుకరణ

**- మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా**

**చేవెళ్ల ఆగస్టు 16 (నినాదం న్యూస్):**

గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు, బోధన అభ్యాసన సులువుగా సాగేందుకు నూతన స్మార్ట్ టీవీని గ్రామ మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా బహుకరించారు. చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలకు, మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా నూతన స్మార్ట్ టీవీని బహు కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం బట్టి పాఠశాలలో డిజిటల్ క్లాసులకు స్మార్ట్ టీవీ ఎంతగానో ఉపయోగపడుతుందని, అన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామాభివృద్ధికి కోసం ఏదైనా సహాయం చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. ఉపాధ్యాయులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప(స్వ)చ్ఛదనమెక్కడ..?



- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- నిర్లక్ష్యంగా అధికారులు
- పల్లె ప్రకృతి వనాలపై దృష్టేది
- వస్తున్నాం... పోతున్నాం.. కార్యదర్శుల తీరిది
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**ఖమ్మం రూరల్, ఆగస్టు 16,(నినాదం న్యూస్)**

గ్రామాలు పచ్చదనంతో కళకలాడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం వల్ల ముందుకు సాగడం లేదు. పై స్థాయి అధికారులు ఏ విధంగా ఉన్నారో అదే రీతిలో గ్రామ స్థాయి కార్యదర్శులు సైతం మందకొడిగా ఉండటంతో ఈ కార్యక్రమం గ్రామాల్లో చతికిలబడుతోంది. మొదటి రోజు ఆర్భాటంగా చేసిన అధికారులు రెండో రోజు నుండే ఈ కార్యక్రమంలపై మొఖం చాటేశారు. దీంతో గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు స్వచ్ఛదనంపై అవగాహన కార్యక్రమం చేయకపోవడంతో ప్రజల్లో చైతన్యం కొరవడింది. ప్రభుత్వ కార్యక్రమాలు తూచా తప్పకుండా పాటించాలని స్వయంగా కలెక్టరే గ్రామాల్లో విరివిగా తిరుగుతూ ఆయా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారు. కానీ మండల స్థాయి అధికారులతో పాటు గ్రామ కార్యదర్శులు పచ్చదనం కార్యక్రమంలో అంతగా పాలుపంచుకోలేక పోతున్నారు. ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించడం లేదేమిటని ప్రజలు ప్రశ్నిస్తుంటే నిధులు కొరత అని సమాధానమిస్తున్నారు.

**పల్లె ప్రకృతి వనాలపై దృష్టేది ?**

గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రజలకు అవసరమైన రీతిలో ఉండాలనే ఉద్దేశ్యంతో లక్షలాది రూపాయాలు వెచ్చించి పల్లె ప్రకృతి వనాలు ప్రతి గ్రామంలో నిర్మించారు. నాటిన ప్రతి మొక్కకు గ్రామ పంచాయతీ సిబ్బందితో నీళ్ళు పోయించి దానిలో ఉన్న వృథా చెత్తను తొలగించేవారు. కానీ నేడు గ్రామస్థాయి అధికారుల నిర్లక్ష్యం కారణంగా పల్లె ప్రకృతి వనం గేట్లు కూడా తీయక పోవడం గమనార్హం. ఈ విషయంపై కలెక్టర్ ఆగ్రహించిన సందర్భాలున్నాయి. కానీ గ్రామ కార్యదర్శుల నడవడిక అదే రీతిలో కొనసాగుతోంది. మండల స్థాయి అధికారులు ఈ విషయంపై కార్యదర్శులను మందలించినా వస్తున్నామా... పోతున్నామా... అనే రీతిలో కొనసాగుతున్నారు. వీరి తీరుపట్ల గ్రామాల్లో పారిశుద్ధ్య పనులుఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. వీరి నిర్లక్ష్యం కారణంగా లక్షలాది రూపాయాలతో భవిష్యత్తు తరాల కోసం ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు నిరుపయోగంగా మారుతున్నాయి.

గాంధీజీ
కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారింది. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పచ్చదనం.. స్వచ్ఛదనం అధికారుల నిర్లక్ష్యంతో జాడేలేకుండా పోయింది. లక్షలాది రూపాయాలతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలకు తాళం వేసిన గేట్లు దర్శనమిస్తున్నాయి. ఖమ్మం మండల పరిధిలో ఉన్న 28 గ్రామ పంచాయతీలలో ఉన్న కార్యదర్శులు కుంటి సాకు చెబుతున్నారు. ప్రభుత్వం నుండి నిధులు రావడం లేదని వారి ఆరోపణ. జిల్లా అధికారుల ఆదేశాలను పాటించకుండా గ్రామాలకు వస్తున్నామా...!! పోతున్నామా..!! అనే రీతిలో వారి విధులు కొనసాగుతున్నాయి.



**నిర్లక్ష్యంగా ప్రత్యేకాధికారులు**

గ్రామంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో జిల్లా కలెక్టర్ ఆయా శాఖాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్థులను గ్రామ ప్రత్యేకాధికారులుగా నియమించిన విషయం విధితమే. కానీ ఈ అధికారులు ప్రతిరోజు ఏదో ఒక సమయంలో ఆ గ్రామానికి వెళ్లి అభివృద్ధి పనులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ నిబధంనలు పాటించకుండా కేవలం గ్రామ కార్యదర్శులకే పూర్తి బాధ్యత అప్పజెప్పి చేతులు దులుపుకుంటున్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన అరకొర నిధులు ఖర్చు చేయుటకు ప్రత్యేకాధికారి చెక్కుల మీద సంతకాలు చేయవలసి ఉంది. ఆ సమయంలో మాత్రమే ఆ అధికారులు పంచాయతీ కార్యాలయానికి వచ్చి చెక్కుల మీద సంతకాలు చేసి మమ అనిపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసుకెళ్లకుండా వీరు గండికొడుతున్నట్లవుతుంది.

**వస్తున్నామా... పోతున్నామా...**

గ్రామాలను అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ కార్యదర్శులకు విధులు బాధ్యతలు అప్పగించింది. దీనిలో ప్రతినెల 42 అంశాలపై సమాచారాన్ని ప్రతి గ్రామ కార్యదర్శి మండలాధికారులకు అందిస్తే వాటిని వారు జిల్లా అధికారులకు పంపుతారు. ఇవి రోజూవారి విధి విధానాలు.కానీ పై ఏమీ పనులు చేయకుండా వస్తున్నామా... పోతున్నామా... అనే రీతిలో గ్రామ కార్యదర్శులు కొనసాగుతున్నారు. వేలాది రూపాయలు జీతభత్యాలు తీసుకుంటూ స్థానికంగా ఉండకుండా జిల్లా, మండల కేంద్రాల్లో ఉండి వచ్చిపోతూ మమ అనిపిస్తున్నారు. వీరి నిర్లక్ష్య పనితీరు పట్ల జిల్లా అధికారులు దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తం

- పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- చెరువులు, వాగులు, కుంటల్లో చేపల వేటకు వెళ్ళరాదు
- పట్టణంలో నిండిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి
- మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

మెదక్ నియోజక వర్గంలో శుక్రవారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఎమ్మెల్యే అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మెదక్ పట్టణంతో పాటు నియోజక వర్గంలో సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలో



నిలిచిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అంతే కాకుండా పదేండ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి... కనీసం డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చిన పాపాన పోలేదని ఆయన ధ్వజమెత్తారు. అలాగే పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటిని వెంట వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచనలు జారీ చేశారు.

## భూములపై నిఘా పెంచి కబ్జాలను అరికడదాం

**కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి**

**కాప్రా /జవహర్ నగర్, ఆగస్టు 16:నినాదం న్యూస్,**

ప్రభుత్వ భూములపై నిఘా పెంచి, కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడి ప్రజా అవసరాలకు వినియోగమయ్యేలా చర్యలు తీసుకుందామని రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ఆదేశాల మేరకు జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ అధ్యక్షతన ప్రభుత్వ భూముల పరిరక్షణకై రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్కారు భూములను కొల్లగొడుతున్న కబ్జాదారుల వివరాలు సేకరించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను అమాయక ప్రజలు కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ జూనియర్ అసిస్టెంట్ పాండు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్. విజయేంద్రసాయి, రికార్డ్ అసిస్టెంట్లు కాశీరాం, రవి తదితరులు పాల్గొన్నారు.



## పాపన్నపేటలో నూతన మార్కెట్ యార్డ్ ప్రారంభం





**మెదక్ ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్ )**

మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంకు శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలపై విచ్చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పాపన్నపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డ్‌ను శుక్రవారం ప్రారంభించారు. పాపన్నపేట మండలం నార్సింగి గ్రామంలోని గౌడ కులస్థులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు ఒక వరం అని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. స్త్రీలను అగౌరవపర్చుతూ మాట్లాడిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ కు ప్రజలు తగిన బుద్ది చెపుతారని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే కేటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను, నాయకులను గుండెల్లో పెట్టుకోని చూసుకుంటామని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు . సందర్భంగా కార్యకర్తలనుద్దేశి ంచి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన హామినిచ్చారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు యాభై మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## నిరుద్యోగులకు శిక్షణ

**- జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 నినాదం న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యములో నిరుద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతు ందని బీసీడిడబ్ల్యూఓ ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిజి.బిసి.ఇయస్ డిటిసి (టిజి.బిసి. స్టడీ సర్కిల్) రెఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్, డిష్ వాషర్, ఏర్ కండిషనర్ రిపేర్, ఇన్సులేషన్, గ్యాస్ ఛార్జింగ్, యల్‌టీవి, ఓయల్ఇడి మానిటర్, మైక్రోవేవ్ ఒవెన్, వాటర్ ప్యూరిఫైర్, బేసిక్ యచ్ఏరిపేర్, ఇన్సులేషన్ స్పోన్సోరింగ్ ఆఫ్ యల్ జి. హాప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ, యన్ యస్ఐసి ఎలెక్ట్రోనిక్ కాంప్లెక్స్ కుషాయిగూడలో బిసి కులస్తులకు శిక్షణ ఇవన్నట్లు ఆయన తెలిపారు. రిఫ్రిజేటర్, వాషింగ్ మిషన్, ఏర్ కండిషనర్ రిపేర్, ఇన్‌స్టాలేషన్, గ్యాస్ ఛార్జింగ్‌కు 10వ తరగతి, ఐటిఐ/డిప్లొమా/ ఇంటర్మీడియట్ / వొకెషనల్ అర్హత కలిగిన వారికి అదేవిధంగా యల్‌టీవి, ఓయల్ఇడి మానిటర్, మైక్రోవేవ్ ఒవెన్, వాటర్ ప్యూరిఫైర్, బేసిక్ యచ్ఏ రిపేర్, ఇన్సులేషన్‌కు 10వ తరగతి ఇంటర్మీడియట్/ వొకెషనల్ అర్హత కలిగిన వారికి 90 రోజులపాటు శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఈ సంస్థ నుండి నెలకు 4000 రూపాయల చొప్పున 3 నెలలు ట్రైనింగ్ పీరియడ్ స్టైఫండ్ ఇవ్వబడుతుందని అన్నారు. శిక్షణ సమయంలో స్టడీ మెటీరియల్, లంచ్, టి.షర్ట్, బ్యాగ్, సర్టిఫికే షన్ (లెవెల్4) జాబ్ ప్లేస్ మెంట్ ఇండియా /అబ్రోడ్) ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వెంటనే నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకెషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (యన్ సి వి ఇ టి) సర్టిఫికేట్, ప్లేస్ మెంట్ ఇవ్వబడుతుందని తెలిపారు. కనీస అర్హత 10వ తరగతి, వయస్సు 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి సంవత్సర ఆదాయము 5.00 లక్షల లోపు ఉన్నవారు మాత్రమే అర్హులని ఆయన పేర్కొన్నారు. 10వ తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవలసిన వారు ఆన్లైన్‌లో www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా ఆగస్టు 24 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

కారేపల్లి కళాశాల ప్రిన్సిపాల్ కు ఉత్తమ అవార్డు

## ఉత్తమ ప్రిన్సిపాల్‌గా విజయ కుమారి

**- శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపక సిబ్బంది**

**కారేపల్లి, ఆగస్టు 16 (నినాదం న్యూస్):**



కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికైంది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మంలో కలెక్టర్ ముజమిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రిన్సిపాల్ ఈ ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. కారేపల్లి కళాశాలకు రాక ముందు పని చేసిన కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ కుమారి కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు, ఆ కళాశాలకు చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం విజయ కుమారి ను ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపిక చేసి, స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ కుమారి మాట్లాడుతూ తనను ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ విజయ కుమారి కు కళాశాల అధ్యాపక సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# పాండవుల గుట్టలను అభివృద్ధి చేస్తాం

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- ఈ నెల 20న పాండవుల గుట్టకు మంత్రుల రాక
- భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ఈనెల 20వ తేదీన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ఇతర ముఖ్య నేతలు రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని పాండవుల గుట్టలో పర్యటించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాండవుల గుట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గుట్ట కింద నుండి గుట్టపైకి మెట్ల మార్గంలో కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి నడుచుకుంటూ వెళ్లారు. గుట్ట పైన ఉన్న పాండవుల గుహ, కుంతీ గుహ, మేకల బండ, మింగీస బండ, కోట కట్టలు, పురాతన గుహ, శిలా తోరణంలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాండవుల గుట్ట ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈనెల 20వ తేదీన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ఇతర ముఖ్య నేతలు హాజరు కానున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మేడిగడ్డ పర్యటనకు రోడ్డు మార్గంలో వచ్చిన సందర్భంలో పాండవుల గుట్ట ప్రాంతాలను బస్సులోంచి చూపించి, గుట్టలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ మేరకు పాండవుల గుట్టను అభివృద్ధి చేసేందుకు పర్యాటక మంత్రి ఈ గుట్టలకు రానున్నారని, అవసరమైన నిధులు కేటాయించాలని కోరనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పాండవుల గుట్ట పైనుండి బుగులోని శ్రీ వేంకటేశ్వరస్వామి గుట్టకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. గుట్ట చుట్టుపక్కల ఉన్న గ్రామాలైన రావులపల్లి, తిరుమలగిరి, జగ్గయ్యపేట, వెంకటేశ్వర్లపల్లి, కొత్తపల్లి(బీ), జూబ్లీనగర్ గ్రామాల నుండి పాండవుల గుట్ట కు వచ్చే అన్ని రోడ్లను డెవలప్ చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నగేష్, సెక్షన్ ఆఫీసర్ గౌతమి, పంచాయతీ కార్యదర్శి మమత, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఏసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, పున్నం రవి, పట్టెం శంకర్, మైసా బిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, దుగ్యాల రాజేశ్వరరావు, పాత పెల్లి సంతోష్, కోలపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత ఈదురు అనిల్‌కుమార్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ లో డిప్యూటీ డెమోగా విధులు నిర్వహిస్తున్న ఈదురు అనిల్ కుమార్ కి కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ద్వారా స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు ఇవ్వడం జరిగినది. తాను పై అధికారుల ఆదేశం, సహచరుల ఉద్యోగుల సహకారంతో ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ కేంద్రాలను నిరంతరం తనిఖీలు చేస్తూ జిల్లాలో లింగ నిష్పత్తిని పెంచడంలో కృషి చేసినారు. ఉద్యోగమని దైవముగా భావించి ప్రజలకు సేవ చేయడం ధర్మంగా భావించి ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతంగా విధులను నిర్వహిస్తున్నారు. ఉత్తమ ఉద్యోగిగా అవార్డు వచ్చినందుకు వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ కు కృతజ్ఞతలు తెలిపినారు.

## కోడవటంచలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటాన్చె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రావణ శుక్రవారం కావడం తో మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని గజవాహనం సేవపై ఆలయ వీధుల గుండా ఊరేగించారు. అనంతరం నివేదన తీర్థ ప్రసాదను స్వీకరించారు. శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్, పుర ప్రముఖులు కొలుగూరి రాజేశ్వరరావు, ముల్కనూరి బిక్షపతి, ఆలయ సిబ్బంది గోరంట్ల శ్రావణ్, సున్నాయిల సుధాకర్, నాగుల సుదర్శన్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.


## వరంగల్ తూర్పులో ప్రజలకు కొండా కుటుంబం ఎల్లవేళలా అండా

### -మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హామీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీ లో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు. వరంగల్ తూర్పు నియోజకవర్గం తో పాటు ఇతర ప్రాంతాలకు, వివిధ డివిజనులకు చెందిన ప్రజలు కొండా మురళీధర్ రావు ని కలిసి తమ సమస్యలను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తులు చేశారు. వెంటనే స్పందించి కొండా మురళీధర్ రావు సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంతవరకు సమస్యలను ఫోన్లోనే పరిష్కరించారు. పలు సమస్యల పై అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ఏ సమస్యలున్నా తన దృష్టికి కానీ మంత్రి కొండా సురేఖ దృష్టికి గాని తీసుకురావాలని, ప్రజలకు ఎల్లవేళలా కొండా కుటుంబం అండగా ఉంటుందని, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మరోమారు ప్రజలకు స్పష్టం చేసి హామీ ఇచ్చాను. ఈ కార్యక్రమంలో బాధితులు, కాలనీవాసులు, వివిధ డివిజనుల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన అవసరం



**నూతనకల్ ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
సైబర్ నేరాల పట్ల ప్రజలు విద్యార్థులు యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం మండలంలో నాగార్జున పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు సీఐ శ్రీను నాయక్, ఎస్సై మహేంద్రనాథ్ వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఫోన్లలో ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దని అపరిచిత వ్యక్తులతో మాట్లాడొద్దని డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరం ఉండాలన్నారు. చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. సెల్ ఫోన్లు, టీవీలకు, బాల్యవివాహాలు, షీటీమ్స్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టాల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్ కి ఫోన్ చేయాలి అన్నారు. ఈనాటి కార్యక్రమములో నాగార్జున పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ఉపాధ్యాయులు, కళాబృందం, ఎల్లయ్య, గోపయ్య, కృష్ణ, చారి, నాగార్జున ,తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 నినాదం న్యూస్:**




మహిళలను అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని ఒకటవ వార్డు కౌన్సిలర్ వేముల కొండ పద్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద పట్టణ మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలు ఇబ్బంది పడకూడదన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తే విమర్శలు చేయడం సరికాదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు న్యాయం జరుగుతుంటే కేటీఆర్ చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారని అన్నారు .మహిళలకు క్షమాపణ చెప్పకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కౌన్సిలర్లు నామ అరుణ, గండూరి రాధిక రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు గాజుల రాంబాయమ్మ ,గద్దల శిరీష, దివ్య, పాల్గొన్నారు.

## సూర్జిత్ నగర్ స్థానిక సమస్యలు పరిష్కరించండి

### -సిపిఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ లోని 31వ డివిజన్ సూర్జిత్ నగర్ లో రోడ్డు డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి 31వ డివిజన్ కార్పొరేటర్ మామిళ్ల రాజు కి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ సందర్భంగా సూర్జిత్ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు, సిపిఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్ మాట్లాడుతూ న్యూ శాంయపేట 31 డివిజన్ సూర్జిత్ నగర్ కాలనీలోని అభివృద్ధి పనుల కోసం గత 20 సంవత్సరాల నుండి అనేకసార్లు మున్సిపల్ అధికారుల చుట్టూ తిరిగి అనేక వినతి పత్రాలు సమర్పించి, విజ్ఞప్తి చేసుకున్నామని, అయినా ఇంతవరకు మా కాలనీ అభివృద్ధి చేసే దిశగా కనపడుటలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మా కాలనీ లో 500 కుటుంబాలు జీవిస్తున్నాయని, వీరంతా రోజువారి కూలిపని, ఇళ్లల్లో పాచి పని, ఆటో రిక్షా, గుమస్తా కార్మికులుగా, జీవనం కొనసాగిస్తున్నారని, వారి బ్రతుకులు అగమ్య గోచరంగా ఉన్నాయని ఆయన అన్నారు. వర్షాకాలం వస్తే రోడ్లన్నీ బురద మాయంగా తయారై ప్రజలు, బయటకి, విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితిలో ఉన్నామని, గతంలో మా కాలనీ అభివృద్ధి కోసం గత మేయర్ మా కాలనీ సందర్శించి 82 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగినదని, మా కాలనీ లో అపరిశుభ్రంగా ఉన్న వివిధ సమస్యలపై అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం, ఇతర అభివృద్ధి కోసం 82 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగినదని, నిధులు మంజూరు కాబడి దాదాపుగా మూడు సంవత్సరాల కాలం గడుస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో గత కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు కాలనీ మొత్తం అస్తవ్యస్తంగా తయారై ఇండ్ల సమీపంలోనే వరద నీరు నిలిచిపోయి కాలనీ వాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నిధుల వినియోగంపై సంబంధిత శాఖ అధికారులతో విచారణ చేయగా మా కాలనీ కేటాయించిన 82 లక్షల నిధులను వేరే ప్రాంతాల్లో అభివృద్ధికి మళ్లించినట్టుగా మా దృష్టికి వచ్చినందున మళ్లీ నిధులు కేటాయించి సూర్జిత్ నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించే తక్షణమే కాలనీ అభివృద్ధి చేయాలని స్థానిక కార్పొరేటర్ మామిళ్ల రాజు కు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి సూర్జిత్ నగర్ సమస్యలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్యలు వారం రోజుల్లో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి మౌళి, డి ప్రభాకర్,ఇ వనమాల,కే రమేష్, ఆర్ మయూరి, కే యాకయ్య, శ్రీనివాస్, గేదెల ఆదినారాయణ, కేతమ్మ, లక్ష్మణ్, సంజీవ, వక్కల రఘు, తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ పోచం మైదాన్ సెంటర్‌లో

## కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన ఎర్రబెల్లి స్వర్ణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్ లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అత్యంత అవహేళన గా మాట్లాడుతూ మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో శుక్రవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గ్రేటర్ వరంగల్ మహా నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్, కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్లు కత్తెర లక్ష్మణ్, ధూపం సంపత్, జన్ను రవి, ఓబీసీ జనరల్ సెక్రెటరీ వరుణ్,యూత్ కాంగ్రెస్ పరమేష్,గిన్నారపు రాజు,జన్ను ఆదాం, ఐ ఎన్ టి యు సి చంద్రమౌళి,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులు అవార్డులు పొందడం అభినందనీయం

**కోదాడ,ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
మున్సిపల్ ఉద్యోగులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు పొందడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో కోదాడ మున్సిపాలిటి నుండి ఉత్తమ సేవా పురస్కారాలు పొందిన శానిటరీ ఇన్స్ పెక్టర్ పి యాదగిరి, బిల్ కలెక్టర్లు టి శివప్రసాద్, రంగాచారి అనంతలక్ష్మి స్వీపర్ కొమ్ము నాగేశ్వరరావు ట్రాక్టర్ డ్రైవర్ మహబూబ్ పాషా లను అభినందించి మాట్లాడారు. విధులను అంకితభావంతో నిర్వహించడం వల్లే అధికారులు వారి సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేసి అవార్డులు పొందాలన్నారు. అవార్డులు పొందిన ఉద్యోగులు భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో అవార్డులు పొంది కోదాడ మున్సిపాలిటీకి పేరు తేవాలన్నారు. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ అవార్డులు పొందిన ఉద్యోగులను అభినందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు .అనంతరం పూల మాలలు శాలువా, మెమోంటో లతో అవార్డు గ్రహీత లను ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందన పొందిన ఉద్యోగులు మాట్లాడుతూ



తమ సేవలను గుర్తుంచుకొని మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ళ కృష్ణా రావు, పారా వెంకటేశ్వర్లు, వంటిపులి రమా శ్రీనివాస్ ,నెమ్మది దేవమణి , సింగారెడ్డి ,అనిల్ రెడ్డి ఖాజా మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్) :**
డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సంక్రమిత వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి జ్వరాలు నమోదు అవుతున్న ప్రాంతాలలో ఫీవర్ సర్వే పకడ్బందీగా చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం డ్రై డే సందర్భంగా వనపర్తి మున్సిపాలిటీలో బ్రహ్మం గారి వీధి, గోపాల్ పేట మండలంలో జయన్న తిర్మలాపూర్ ప్రాంతాల్లో జరుగుచున్న డ్రై డే కార్యక్రమాలను పరిశీలించారు. జయన్న తిరుమలాపూర్ గ్రామంలో గత నెల డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటిని సందర్శించారు. ఇంటివారితో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిలువ ఉన్న స్వచ్ఛమైన నీటిలో డెంగ్యూ కారకమయ్యే దోమలు గుడ్లు పెడతాయి అందువల్ల ఎక్కడ నిలువ నీరు వర్షపు నీరు ఉండకుండా పారవేయాలని కాలని వాసులకు అవగాహన కల్పించారు . ప్రతి శుక్రవారం అర గంట సమయం కేటాయించి నిలువ నీరు పారబోస్తే దోమల వ్యాప్తినీ అరకట్టవచ్చు అన్నారు. జ్వరాలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో జ్వరం సర్వే నిర్వహించి రక్త నమూనాలు సేకరించి వ్యాధి లక్షణాలు కనుక్కోవాలని ఆదేశించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సంక్రమిత వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు



తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు..అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు , స్టాక్ నిల్వలు పరిశీలించారు. గోపాల్ పేట మండల ప్రత్యేక అధికారి లక్ష్మి బాయి, వైద్య శాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్ తిలక్, ఎంపీడీఓ శంకర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, కౌన్సిలర్ బ్రహ్మ చారి తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పెయికి నివాళులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
మాజీ భారత ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అత్యున్నత వ్యక్తిత్వం గల వ్యక్తిగా వాజ్ పేయి ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, ఎండి రంగరాజు, రుక్మారావు, నరసింహ ,శైలేందర్ ,భాస్కర్, సాయి, ఇతరులు పాల్గొన్నారు.

## హెల్త్ అసిస్టెంట్ కిరణ్‌ను సస్పెండ్ చేయాలి

- రామగుండం నగర పాలి పారిశుధ్యకార్మికులపై వేదింపులు అధికారి అవినీతి పై సమగ్ర విచారణ జరపాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వాలి
- సంబంధిత సొసైటీ గ్రూప్ నిధుల పైనా విచారణ చేపట్టాలి
- డిహెచ్ పిఎస్ నాయకులు మద్దెల దినేష్
- అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కి ప్రజా సంఘాల వినతి



**గోదావరిఖని ఆగస్టు 16( నినాదం):**
విజయ్ అనే పారిశుద్ధ్య కార్మికుడి ఆత్మహత్యాయత్నానికి కారకుడైన హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ను సస్పెండ్ చేయాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి నేత మద్దెల దినేష్ లు జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ని కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో ఆమెను కలిసి వినతి పత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్య విభాగం మొదటి నుండి అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ సంస్థ పరువు ప్రతిష్టను మంటగల్పుతున్నారన్నారు. హెల్త్ అసిస్టెంట్ కిరణ్ భయంకర వేధింపులు భరించలేకనే స్వాతంత్ర్య దినోత్సవం రోజు కార్మికుడు విజయ్ అఘాయిత్యానికి పాల్పడ్డట్లు ఆరోపించారు. మేయర్, కమిషనర్ , ఇతర ప్రజాప్రతినిధులు జెండా ఆవిష్కరించిన ముగించిన కొద్ది క్షణాల్లోనే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించటం నిజంగా దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. అవినీతిపరుడైన హెల్త్ అసిస్టెంట్ కిరణ్ పెట్రోల్,డీజిల్ తదితర అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ కొందరు అధికార పార్టీ నేతల అండదండలతోనే తనను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతో నియంతలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతంలోనూ ఇతని పై ఫిర్యాదు చేయడం జరిగిందని, వారు గుర్తు చేసారు. అదేవిధంగా పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులను టార్గెట్ గా చేస్తూ తనకు నచ్చిన వారికి ఓరకం, గిట్టని వారితో ఇంకో రకమైన పనులను చేయిస్తున్నాడని ఆరోపించారు. ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపిస్తున్నాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయనపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని వారు కోరారు. అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో పనిచేసిన కార్మికులకు వేతనాలు అందలేదని కనుక వెంటనే వారికి వేతనాలు ఇప్పించాలని వారు కోరారు. 2020 లో పారిశుధ్య విభాగానికి చెందిన కార్మికుల భద్రత, వారి అవసరాల కొరకు సొసైటీ గ్రూప్ గా గత కమిషనర్ ఐఏఎస్ ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఆ నిధులు ఎక్కడున్నాయి? ఖర్చు,మిగులు వివరాలపై విచారణ జరపాలని పేర్కొన్నారు. కలెక్టర్ అరుణశ్రీ సైతం వీరి వినతిపై సానుకూలంగ స్పందించినట్లు నాయకులు తెలిపారు.

# బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను వంద శాతం అమలు చేయాలి

- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం న్యూస్):** ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను వంద శాతం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. శుక్రవారం ఉదయం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమన్వయ సంప్రదింపుల సమావేశానికి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2016 తర్వాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగు నీటి లభ్యత పెరిగి వ్యవసాయంతో పాటు రైతుల ఆర్థిక స్థోమత పెరిగిందన్నారు. అదేవిధంగా రైతుల రుణమాఫీ సైతం జరిగి బ్యాంకుల రుణాలు అన్ని తిరిగి జమ అయ్యాయని, అందువల్ల అదేస్థాయిలో బ్యాంకర్లు రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. రైతు రుణమాఫీ ద్వారా వనపర్తి జిల్లాలో దాదాపు 400 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని, వ్యవసాయ రుణాలు మాత్రం 10 శాతం దాటలేదని వాపోయారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 3454.92 కోట్లు వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోగా జూన్, 2024 వరకు కేవలం 324.92 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. యం.ఎస్.యం. ఈ, ప్రయారిటీ సెక్టార్లు అయిన విద్యా, గృహ నిర్మాణం తదితర రం గాల్లో 3961 కోట్ల రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకోగ ఇచ్చింది. మాత్రం 386.28 కోట్లనీ అన్నారు. జిల్లా అభి వృద్ధిలో బ్యాంకులు భాగస్వాములు కావా లని, వ్యవసాయ రుణా లతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రుణ సదుపాయం ఉన్న రంగాల పై యువతకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులు పంట రుణాలకు వెళ్ళినప్పుడు ఇబ్బందులు పెట్టకుండా రుణాలు ఇవ్వాలని సూచించారు. కొన్ని బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయని, ఇంతకు ముందు రుణాలు పొంది రుణమాఫీ జరిగిన తర్వాత తిరిగి రుణాలు అడిగితే అభ్యంతరాలు పెడుతున్నాయని కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. అసైన్డ్ ల్యాండ్, లావుని పట్టా భూములకు రుణాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలక్టర్ అసైన్డ్ భూములు, లావుని పట్టాలు ఇచ్చింది ప్రభుత్వమే, ప్రభుత్వం వాటిని తిరిగి తీసుకునేది ఉంటే నష్టపరిహారం చెల్లిస్తారు అలాంటప్పుడు రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని బ్యాంకర్లను ప్రశ్నించారు. అసైన్డ్ భూములు ఇంకొకరికి అమ్మడానికి వీలు లేదు కానీ వ్యవసాయ రుణం తీసుకోడానికి ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పారు. అదేవిధంగా రైతులు, మహిళా సంఘాల సభ్యులు రుణాలు తీసుకునేటప్పుడు డిపాజిట్ కింద లేదా సేవింగ్ కింద అగ్రిమెంట్ చేసుకోవడం సరికాదన్నారు. లబ్ధిదారులకు ముందు వివరించి చెప్పాలని, వారు సమ్మతం ఇస్తే తప్ప బలవంతంగా అగ్రిమెంట్ పై సంతకాలు తీసుకోవద్దని తెలియజేశారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు సభలు ఏర్పాటు చేయడం జరుగుచున్నాయని, అక్కడ బ్యాంకర్లు హాజరై రుణాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చాలా బ్యాంకులు డిపాజిట్లకు తగ్గ రుణాలు (సి.డి.రేషియో) పాటించడం లేదని అన్నారు. సి.డి.రేషియో ఖచ్చితంగా పాటించాలని బ్యాంకర్లను సూచించారు. కలెక్టరేట్ కాంప్లెక్స్, వనపర్తి పట్టణంలోని సమీకృత మార్కెట్ సముదాయంలో కొత్తగా బ్యాంకులు, ఏ.టి యం నెలకొల్పాలని సూచించారు. ఈ సమావేశంలో యల్.డి. ఒ రిజర్వ్ బ్యాంక్ రెహమాన్, నాబార్డ్ ఏ.జి.యం మనోహర్ రెడ్డి, ఏపీజీవిబి ఆర్.యం రంజిత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, యూనియన్ బ్యాంక్ ఏ .జి.యం మురళీ, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు, కొంతమంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాంబయ్య శవానికి పోస్ట్ మార్టం



**కాగజ్ నగర్ ఆగస్టు 16( నినాదం న్యూస్):**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం బురదగుడ గ్రామానికి చెందిన కొట్రంగి సాంబయ్య (36) అలియాస్ కొట్రంగి శ్యామ్ రావు ఈ నెల మూడున అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటనను ప్రమాదవశాత్తు మరణంగా కుటుంబీకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామస్తులు సాంబయ్య మరణం పై పలు అనుమానాలు ఉన్నట్లు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు .ఆ ఫిర్యాదు మేరకు శుక్రవారం రూరల్ ఎస్సై మహేందర్ ,వైద్యులు ,ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో శవాన్ని రి పోస్టుమార్టం నిర్వహించారు .పోస్టుమార్టం నివేదిక ఆధారంగా విచారణ జరిపి చర్య తీసుకుంటామని కాగజ్నగర్ రూరల్ పోలీసులు వివరించారు.

## వైభవోపేతంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు



**బెల్లంపల్లి ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం బెల్లంపల్లి పాఠశాలలో శుక్రవారం వైభవోపేతంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు నిర్వహించారు. ఈ సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమంలో సుమారు 64మంది మాతృమూర్తులు వరలక్ష్మి వ్రతమాచరించారు. ఈ పూజా కార్యక్రమంలో మాతృభారతి సభ్యులు లలిత మారు,పల్లెర్ల సింధు,రాజేశ్వరి,కల్పన,పాఠశాల ఆచార్య బృందం,ప్రబంధకారిణి ఉపాధ్యక్షులు సూరం లక్ష్మీనారాయణ,విభాగ్ అకాడమిక్ ఇంచార్జి పూదరి సత్యనారాయణ,పాఠశాల ప్రధానాచార్య ఇంగు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొని వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమం విజయవంతం చేశారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

### -డా. పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్యే



**సిర్పూర్,ఆగస్టు16(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలం గుండాయిపేటలో ఇటీవల జ్వరంతో మృతి చెందిన జాడే పూజ, భోయర్ కాళిదాస్ కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంభీకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ అధ్వానంగా ఉందని, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన ఫోన్ లో జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వాహణపై దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మండలాధ్యక్షుడు వానుపటేల్, నాయకులు కుంచాల విజయ్, మృత్యుంజయ్, యశ్వంత్, పండరి, చందు, పాల్గొన్నారు.

## సిర్పూర్ నియోజకవర్గంలో బంద్ ప్రశాంతం



**సిర్పూర్,ఆగస్టు16(నినాదం న్యూస్)**
బంగ్లాదేశ్ లో హిందువులు మరియు మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని కౌటాల, బెజ్జూర్, చింతలమానేపల్లి, సిర్పూర్, పెంచికలపేట, దహేగాం మండలాల్లో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. అదేవిధంగా పాఠశాలల యాజమాన్యాలు బందు పాటించాయి. ఆయా మండల కేంద్రాలలో ద్విచక్ర వాహనాలతో నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ ఆదివారహ స్వామి జయంతి ఉత్సవాలు



**పెద్దపల్లి ఆగస్టు 16 నినాదం న్యూస్:**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారి వద్ద నిత్యాభిషేకం గోపూజ తీర్థ ప్రసాద గోష్టి అలాగే భూ సమస్యల నివారణకై సర్వ కార్యసిద్ధి కొరకై ఆది వరహా హవన తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఆది వరహాస్వామి ప్రధాన ఆచార్యులు వరప్రసాద్ ఆధ్వర్యంలో రామానుజం తదితరులు పూజలను నిర్వహించి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. అలాగే స్వామి వారి వద్ద ఉదయం నుండి భక్తులు, భారీ కరీంనగర్ పెద్దపల్లి మంథని గోదావరిఖని తోపాటు పారిశ్రామిక ప్రాంతమైన దూర ప్రాంతాల నుండి భారీ ఎత్తున హాజరయ్యారు. పూజలను నిర్వహించారు. అలాగే ఆలయ కార్యనిర్వహణాధికారి ఈ కాంత రెడ్డి పూర్తి ఏర్పాట్లను చేశారు. అలాగే కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మాదాసు రవీందర్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# తాండూరు మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**బెల్లంపల్లి ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
తాండూరు మండలంలోని పలు గ్రామపంచాయతీలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ పి హెచ్ సి ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసి,సిబ్బంది వివరాలను వారు వచ్చే ఇన్ టైం అవుట్ టైం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఓపి పేషెంట్లకు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాల్సిన పలు సూచనలు రోగులకు సూచించాలని ఆదేశించారు. అదేవిధంగా తాండూరు గ్రామపంచాయతీ పరిధిలో శానిటేషన్ పనులు,డ్రై డే,ఫ్రై డే,దోమల నివారణకై ఫాగింగ్,బయో లార్వా స్ప్రే చేయించాలని కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం అచ్చులాపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి అక్కడి బడిపిల్లలతో ఇంగ్లీష్ ఎస్సే లు వ్రాయించి వారికి పలు సూచనలు చేశారు. ప్రైమరీ పాఠశాల నుండి జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు వచ్చిన పిల్లలకు అదనపు క్లాసులు తీసుకొని వారిని కూడా100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు,సిబ్బంది కి సూచించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి,కెజివిబి లో వంట గది,స్టాఫ్ రూం,మంచినీటి ఆర్ ఓ ప్లాంట్ తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల మెజర్,మైనర్ పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా జ్యోతి బా పూలె పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటశాలను సందర్శించి విధ్యార్థులకు మంచి ఆహారం ఇవ్వాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాల విధ్యార్థులకు సరైన వసతులు లేనందున మాదారంలోని సింగరేణి పాఠశాల భవనాన్ని ఈ పాఠశాలకు కేటాయించాలని ప్రిన్సిపల్ కోరగా సింగరేణి పాఠశాల భవనాన్ని సందర్శించి శిథిలావస్థలో ఉన్న గదులను చూసి కలెక్టర్ నిరాకరించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ శ్రీనివాస్,తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్,పంచాయతీ కార్యదర్శులు కల్పన,సౌందర్య,దివాకర్,పలువురు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మండలంలో భక్తిశ్రద్ధలతో మహిళల వరలక్ష్మీ వ్రతాలు



**జగిత్యాల ఆగస్టు 16 నినాదం న్యూస్ :**
శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా పలు దేవాలయాల్లో, నివాసాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు, పలు ఆలయాలు నివాస గృహాలు మహిళా భక్తులతో కిటకటలాడాయి. మహిళా భక్తులు అమ్మవారి విగ్రహాలను తయారు చేసి ఇండ్లల్లో చూడ ముచ్చటగా రంగు రంగుల పూలతో పట్టు వస్త్రాలతో అమ్మవార్లను అలంకరించి కుంకుమార్చన అమ్మవారికి ఒడి బియ్యం పోయడంతోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో వరలక్ష్మీ పూజలను ఆచరించారు. పులిహోర , సిరా ప్రసాదతో విందిచ్చారు కొందరు వారి వారి ఆర్థిక స్థోమతో కూర గాయాల బోజనతో విందులిచ్చారు, బియ్యం, పప్పు, బెల్లంతో ప్రసాదం తయారు చేసి వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, వరలక్ష్మీ పూజ అనంతరం నీరాజన మంత్ర పుష్పం సమర్పించారు. పురోహితులు అభిషేకాలు అష్టోత్తర సహస్రనామావళితో కుంకుమార్చన మహిళా భక్తులతో జరిపించారు. అనాదిగా వస్తున్న హిందూ ధర్మం ప్రకారం తోటి మహిళలను తమ ఇళ్ళకు ఆహ్వానించి వారి కాళ్లకు పసుపు నోదట కుంకుమ బొట్టు పెట్టి గౌరవంగా పాదాలకు నమస్కరిస్తారు. అనంతరం వాయునం నీకిస్తినమ్మ వాయినం నేను తీసుకొంటినమ్మ అంటూ ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు,

# కబ్జాకు గురవుతున్న ఖానాపూరం క్రీడా ప్రాంగణం






**కోదాద,ఆగస్టు16(నినాదం న్యూస్):**
ప్రభుత్వ లక్ష్యం గ్రామీణ ప్రాంతాలలో యువకులకు విద్యార్థుల, నిరుద్యోగుల కొరకు, క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి వారిని క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ఈ ప్రాంగణాల ఏర్పాటుకై గతంలోని ప్రభుత్వ స్థలాలను సర్వే చేయించి వాటి సరిహద్దులను ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణాలకు కేటాయించేలా ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలతో అనంతగిరి మండల వ్యాప్తంగా రెండుమూడు గ్రామాల మినహా అన్ని గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటయ్యాయి. ఇక్కడ ప్రాంగణాలు కొన్ని గ్రామాలలో వినియోగించబడుతున్న మరికొన్ని గ్రామాలలో అధికారుల అలసత్వం కారణంగా పట్టించుకోని నాధుడు లేకపోవడంతో కబ్జాకు గురవుతున్నాయి. ఇటువంటి కబ్జా ఉదాంతమే అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని క్రీడా ప్రాంగణం. గత ప్రభుత్వం ఆరు ఎకరాల మేర క్రీడా ప్రాంగణం ఏర్పాటుచేసి సుమారు 2000 మొక్కల వరకు నాటింది. నాటి మాజీ ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా ఈ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ క్రీడా ప్రాంగణం కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. ఆ క్రీడా ప్రాంగణంలో సుమారు రెండు ఎకరాల మేర దున్ని సాగు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఆ గ్రామ ప్రజలు ప్రభుత్వ భూమిని అలా కబ్జా చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించకపోతే మిగతా భూమి కూడా కబ్జాకు గురవుతుందని తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా ఆ గ్రామానికి చెందిన యువత కోరుతున్నారు.

## మహిళలకు వెంటనే కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

**జగిత్యాల ఆగస్టు 16 నినాదం న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలోని మహిళా సోదరీమణులందరికీ వెంటనే సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీమంత్రి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు, ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి విలేకరులతో మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలు బ్రేక్ డ్యాన్స్ చేసుకోవచ్చని సిరిసిల్ల ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి ఆయన తప్పు పట్టారు ,10 సంవత్సరాల పరిపాలనలో బిఆర్ఎస్ పార్టీకి మహిళలు యాధికి రాలేదని మహిళలకు ఎక్కడ లేని విధంగా ఇక్కడ ఉచిత బస్సు ప్రయాణము కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడంతో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు, పదేళ్ల కాలంలో మహిళలకు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు, టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు , కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీ ల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదన్నారు , అధికారం కోల్పోయి బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు చేస్తుందని దీన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్‌కి ఘన నివాళులర్పించిన కృష్ణారెడ్డి

**వీణవంక ఆగస్టు 16 నినాదం న్యూస్ :**
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ వర్ధంతి సందర్భంగా వీణవంక మండలం చల్లూరులో స్థానిక బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా అటల్ బిహారీ వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ భారతదేశ పురోగతి కోసం ఎంతో పరితపించి, గణనీయమైన కృషి చేశారన్నారు.

అటల్ బిహారీ వాజ్ పాయ్ 1998 నుండి 2004 వరకు మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారని , బిజెపి అగ్ర నాయకుల్లో ఒకరిగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. వాజ్ పాయ్ నాయకత్వంలో భారతదేశం చాలా వృద్ధి చెందిందన్నారు. ముఖ్యంగా విస్తృతశ్రేణి రంగాల్లో 21వ శతాబ్దపు భారతదేశానికి పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. వాజ్ పాయ్ దేశానికి చేసిన సేవలు మరవలేనివన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సదానందం కుమార్ గోవింద రెడ్డి వీరాస్వామి రజమల్లు సమ్మయ్య కుమార్ వెంకటేశ్ రవీందర్ హరీశ్ అజయ్ నవీన్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి -కునారం ఆర్వోబీ పనులు వేగవంతం చేయాలి





### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు16( నినాదం న్యూస్):**
పెద్దపల్లి -కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 119. 50 కోట్ల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. శ్రీరాంపూర్ వైపుగా 28 స్లాబ్ లు, 150 మీటర్ల అప్రోచ్, పెద్దపల్లి వైపుగా 18 స్లాబ్ లు, 145 మీటర్ల అప్రోచ్ తో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఆర్అండ్ బి ఈఈ భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

**రామగిరి ఖిల్లా అభివృద్ధికి చర్యలు**

జిల్లాలోని రామగిరి ఖిల్లా ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్ లో రామగిరి ఖిల్లా అభివృద్ధి పై శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష అధికారులతో సమీక్ష నిర్వహించారు. రామగిరి ఖిల్లాను అభివృద్ధి చేయడం ద్వారా జిల్లాలో మంచి పర్యాటక ప్రాంతం ఏర్పాటు అవుతుందన్నారు. బేగంపేట నుంచి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో డీఎఫ్వో శివయ్య, పంచాయతీ రాజ్ ఈఈ గిరీష్ బాబు, రామగిరి తహసిల్దార్ రాంచందర్ రావు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆన్ లైన్ ద్వారా ఇసుక బుకింగ్

సాండ్ టాక్సీ ద్వారా ఇసుక సరఫరాకు ఆన్ లైన్ బుకింగ్ ప్రక్రియ ఈనెల17 నుంచి( శనివారం) ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరుకుల్ల, గట్టెపల్లి ఇసుక రీచ్ ల నుండి సాండ్ టాక్సీ (మన ఇసుక వాహనం) విధానాన్ని ప్రారంభిస్తున్నామని, మన జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, జూలపల్లి , ఎలిగేడు, ఓదెల మండలాల ప్రజలకు సాండ్ టాక్సీ ద్వారా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక బుక్ చేసిన 48 గంటల లోగా డెలివరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టన్ను ఇసుక కోసం ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలతో పాటు పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి రూ.1900లు, పెద్దపల్లి మండలం సబ్బితం తోపాటు జూలపల్లి, ధర్మారం మండలాలకు రూ.2100 లు పెద్దపల్లి, ఎలిగేడు మండలాలకు రూ.1750లు ఎ సుల్తానాబాద్ మండలానికి రూ.1100 లకు సరఫరా చేయడం జరుగుతుంద న్నారు. మన ఇసుక వాహనం వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం నుంచి ఇసుక డెలివరీ ప్రారంభిస్తామని తెలిపారు. మన ఇసుక వాహనం కాల్ సెంటర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఏర్పాటు చేశామని, ఇసుక బుకింగ్ లో ఇబ్బందులు ఎదురైతే కాల్ సెంటర్ నెంబర్ 08728-223310, 08728-223318 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు. సమాచారం కోసం ఇంచార్జి అధికారి శ్రీనివాస్ (9515977538) సంప్రదించాలని తెలిపారు.

## నేడు జమ్మికుంటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### -జమ్మికుంట పట్టణ ఏఈ సురేష్



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలో నేడు పలుచోట్ల ఉదయం 11 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పట్టణ ఏఈ సురేశ చారి ఒక ప్రకటన తెలిపారు. రెండో శనివారం సందర్భంగా పట్టణంలోని సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాను ఈ క్రింది ఏరియాలలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు మోతులగూడెం మారుతి నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ దుర్గా కాలనీ అంబేద్కర్ కాలనీ పాత మార్కెట్ ఏరియా మసీద్ ప్రాంతం మాచినపల్లి గ్రామం మోత్కులగూడెం ఇండస్ట్రియల్ ఏరియా లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## నాగం పేట ప్రభుత్వ పాఠశాలకు డెస్క్ బెంచీల వితరణ



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మండలంలోని నాగంపేట ప్రభుత్వ పాఠశాలకు శ్రీ సత్య సాయి సేవ సమితి జమ్మికుంట వారి ఆధ్వర్యంలో విద్యార్థులు కూర్చొని రాసుకోవడానికి వీలుగా ఉండే 12 డెస్క్ బెంచీలను అందించినట్లు సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పిల్లలకు రాసుకోవడానికి అనుకూలంగా ఉండే విధంగా 12 బెంచ్ లను సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అందించడం జరిగిందని పిల్లలు బాబా ఆశీస్సులతో మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు స్వామివారి ప్రసాదం కింద నోట్ బుక్స్ పెన్నులు పండ్లు బిస్కెట్లు చాక్లెట్లు అందించారు.

## శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో భక్తుల సందడి



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని పలు ఆలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు ఉదయాన్నే పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్లకు ఓడి బియ్యం పోశారు. పట్టణంలోని శివాలయంలో పలువురు మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ మాట్లాడుతూ, శ్రావణమాసం లో వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మి శుక్రవారం అంటారని పురాణాల ప్రకారం పరమశివుడు దేవితో చెబుతూ శ్రావణ మాసంలో వచ్చే రెండవ శుక్రవారం రోజు మాంగల్యం కలిగినటువంటి మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం పోసి పుణ్య స్త్రీలకు వాయినం ఇస్తే ఆ కుటుంబానికి సకల శుభాలు జరుగుతాయని ఆ కుటుంబం ఆ లక్ష్మీదేవి కటాక్షంతో సిరిసంపదలకు లోటు లేకుండా జీవిస్తారని ఆ నమ్మకంతోనే మహిళలు వరలక్ష్మి శుక్రవారం రోజు ఉదయాన్నే తల స్నానం చేసి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించు కుంటారని ఆయన తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం రోజున మహిళలు భారీ ఎత్తున మంగళహారతులతో ఓడిబియ్యాన్ని తీసుకొని అమ్మవార్లకు సమర్పించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి, సంతోషిమాత ఆలయాల్లో కొనసాగడం విశేషం.

## రైల్వే బోర్డు మెంబర్లకు ఘన సన్మానం



**కరీంనగర్, ఆగస్టు 16(నినాదం న్యూస్):**
సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్లుగా నియమితులైన, పాశం తిరుపతి యాదవ్ ని బొకే ఇచ్చి శాలువాతో సన్మానించిన యాదవ సంఘం నాయకులు కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో పార్టీ కోసం గత 30 సంవత్సరాలుగా కృషి చేస్తున్న బొమ్మకల్ గ్రామానికి చెందిన పాశం తిరుపతి యాదవ్ ని గుర్తించి కేంద్ర రైల్వే బోర్డు నియామక పత్రం అందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ కోసం. పని చేసే ప్రతి కార్యకర్తని గుర్తిస్తాడని మరోసారి రుజువు చేశారు. ఇంకా రాబోయే రోజుల్లో పార్టీలో పని చేస్తున్న జనాభా ప్రకారం ఉన్నంత నామినేట్ పోస్టులు ఇవ్వాలని కోరడం జరిగింది, అందుకు బండి సంజయ్ కుమార్ కు యాదవ సంఘం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . బండి మల్లన్న యాదవ్, దుండ్రా రాజయ్య యాదవ్, బబ్బురి కుమార్ యాదవ్, గాలి రవి యాదవ్, జంగా కొమురయ్య యాదవ్ జంగా తిరుపతి యాదవ్, కాలువ మను యాదవ్, పొలం అంజయ్య యాదవ్, సందబోయిన ప్రసాద్ యాదవ్,తంపనవేని నరసయ్య యాదవ్, కాలువ శ్రీనివాస్ యాదవ్, నన్నవేని కొమురయ్య యాదవ్ నూకల కుమార్ యాదవ్, నన్నవేని కోటి యాదవ్, గ్రామ యాదవులు పాల్గొన్నారు.

## సోదరభావం, పవిత్రతే రక్షాబంధన్ సందేశం

**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం న్యూస్) :**
ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెదలాలనే సందేశాన్ని తెలియజేయడమే రక్షాబంధన్ ఉద్దేశ్యమని బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణి అన్నారు. శుక్రవారం రాఖీ పండగ విశిష్టతను వివరిస్తూ పట్టణంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పలువురికి రాఖీలు కట్టారు. రాఖీ యొక్క విశిష్టతను తెలియజేస్తూ అక్కా చెల్లెలు, అన్నదమ్ముల బంధం గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన మన దేశంలో ప్రతి పండుగ పరమాత్ముని అవతరణ, దివ్య కర్తవ్యాన్ని సూచిస్తుందన్నారు. రక్షణ అంటే విలువలను పెంపొందించుకోవడం, మనం ఏర్పరచుకున్న విలువలను కాపాడుకుంటూ జీవించడం అన్నారు. పరస్పర మాటలు, దృష్టి స్వభావ సంస్కారాలు నిష్కల్మషంగా ఉండాలనే రాఖీ కట్టి మిఠాయి తినిపిస్తారని తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంలో అంత అవినీతిమయం

- మేయర్ లేని ఒక గుట్టను సృష్టించి దాని తొలగింపునకు 80 లక్షలు ఖర్చు దొంగ బిల్లులు సృష్టించిన కాంట్రాక్టర్
- అవినీతికి పాల్పడిన స్థానిక ప్రజాప్రతినిధి, తప్పించుకునేందుకు అధికారులను బలిచేస్తున్న ప్రజా ప్రతినిధులు
- 44వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మెండి శ్రీలత చంద్రశేఖర్ (మార్షల్)



**కరీంనగర్, ఆగస్టు 16(నినాదం న్యూస్ ):**
కిసాన్ నగర్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంలో భాగంగా అక్కడ లేని ఒక గుట్టను సృష్టించి దాని తొలగింపునకు 80 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లుగా దొంగ బిల్లులు సృష్టించి అవినీతికి పాల్పడిన విషయంలో నగరమైన సునీల్ రావు, స్థానిక ప్రజాప్రతినిధి, కాంట్రాక్టర్ ఒక అధికారి అవినీతికి పాల్పడడం జరిగింది. అయితే ఈ విషయంలో అవినీతి జరిగిందనేది వాస్తవం అని ఆ రాయి తొలగింపునకు 1 లక్ష 99 వేల రూపాయలు వ్యయం మాత్రమే ఖర్చు అయిందని తెలుపుతూ మేయర్ సునీల్ రావు ఒక అధికారికి తెలియకుండానే అధికారి పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఇదిలా ఉండగా సంబంధిత కాంట్రాక్టర్ ఆ పనులకు సంబంధించిన బిల్లులను పొందుపరిచే 152 యం.బి బుక్కు పోయిందని నగరంలోని ఒక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. నిబంధనల ప్రకారం యం.బి అనే బుక్కు మున్సిపల్ కార్యాలయంలో లేదా మున్సిపల్ ఏఈ దగ్గర ఉండాలి, గత సంవత్సర కాలం నుండి ఈ బుక్కు సంబంధించిన వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినప్పటికీ అధికారులు ఇవ్వలేని 152 బుక్ గురించి మున్సిపల్ కమిషనర్ ఆరా తీసినప్పటికీ ఆ బుక్ దొరకకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే పూర్తి వివరాలు పొందుపరిచిన ఆ బుక్కు దొరకడం లేదని మేయర్ ఈ అవినీతిలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు అధికారులు కాంట్రాక్టర్ చేత బుక్కు పోయిందని ఫిర్యాదు చేయించడం పథకం ప్రకారమే ఆ బుక్ ను మాయం చేయడం జరిగిందని భావిస్తున్నాము. దొంగకు దొంగే సాక్ష్యం అన్నట్లుగా తమ అవినీతి బయటపడుతుందని అటు మేయరు ఇది కాంట్రాక్టర్ దొంగ నాటకాలు ఆడుతున్నారు. దీని వెనుక ఉన్న రహస్యం ఏమిటో ఇందులో ఎవరెవరి పాత్ర ఉందో జరిగిన అవినీతి ఏమిటో వాస్తవాలు ప్రజలకు తెలియజేయవలసిన విషయంలో మేయర్ బాధ్యత వహించాలి అని డిమాండ్ చేస్తున్నాం. ఈ అవినీతిలో భాగస్వాములైన వారిపై మున్సిపల్ కమిషనర్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరిన స్థానిక కార్పొరేటర్.

## మహిళలకు కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిచో ఎక్కడికక్కడ నిరసనలు చేస్తామని ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు తీవ్రంగా ఖండించారు . ఈ ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు పౌరుషానికి నిదర్శనమైనటువంటి మాతృమూర్తులను ఆదర్శమూర్తులను పట్టుకొని బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్సులు చేసుకోండి అని ప్రభుత్వం మహాలక్ష్మి స్కీం లో భాగంగా ఫ్రీ బస్సులలో బ్రేక్ డాన్సులు రికార్డ్ డాన్స్ చేసుకోండి అని అనడం సభ్య సమాజం తలదించుకునే లాగా కేటీఆర్ గారు మాట్లాడారు. తెలంగాణలోని ఆడపడుచులు అందరూ దీనికి నిరసనగా టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను నాయకులను కేటీఆర్ గారిని ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది. విదేశాలకు వెళ్లి బ్రేక్ డాన్స్ లు రికార్డింగ్స్ చేసిన ఘనత కేటీఆర్ గారిది. కేటీఆర్ ట్విట్టర్ పిట్ట ట్విట్టర్లో క్షమాపణలు చెప్పడం కాదు. బహిరంగంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. అలా చెప్పకపోతే తెలంగాణ మహిళల చేతుల్లో కేటీఆర్ కు మరియు టిఆర్ఎస్ పార్టీ కీ తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అలాగే ఆగస్టు 15 తారీకు లోపల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని గతంలో హరీష్ రావు గారు సవాల్ చేసిన నేపథ్యంలో దమ్ముంటే వెంటనే రాజీనామా చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట చెప్పినట్టుగా మాట తప్పకుండా హామీ నెరవేర్చడం



జరిగింది. 2004 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ అలాగే 2009లో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ 2024లో తెలంగాణలో 2 లక్షల రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో రుణమాఫీ చేసినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాటిస్తే చేసి తీరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గొడిశాల పరమేష్, భోగం సాయి ,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు

- రైతులకు కేసీఆర్ బేడీలు వేస్తే మేము రుణ విముక్తులను చేశాం
- సవాల్ విసిరిన హరీష్ రావు రాజీనామా చేయాలి
- బీఆర్ఎస్ నేతలంతా మాయలోళ్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొమ్మాటి వెంకన్న గౌడ్



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం న్యూస్):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపల చేస్తానని చెప్పి చేసి చరిత్రను తిరిగా రాశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మాటి వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అప్పటి ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా రైతులకు బేడీలు వేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్ ది అయితే అదే గడ్డ మీద రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. వైరా వేదికగా మూడో విడతలో రూ. 2 లక్షల రుణాలు మాఫీ చేయటం చరిత్ర అన్నారుపంద్రాగస్టు లోగా రుణమాఫీ జరగదన్న మాజీమంత్రి హరీష్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాట మీద నిలబడని మాయలోళ్లు అంతా బీఆర్ఎస్ లో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు, కరెంట్ ఫ్రీ, గ్యాస్ ధర తగ్గింపు, రైతు రుణమాఫీ సహా గ్యారెంటీలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమంతో కూడిన ప్రజాపాలన కొనసాగుతుందని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూడలేక టిఆర్ఎస్ నాయకులు అవాకులు, చవాకులు వెళుతున్నారని ఆయన అన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్, ఆగస్టు 16(నినాదం న్యూస్ ):**
మహిళల ఉచిత బస్సు సౌకర్యం పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చర్ల పద్మ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలను మోసం చేసి అధికారం కోల్పోగానే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన చూసి ఓర్వలేక కెటిఆర్ మహిళల ఉచిత బస్సు రవాణ సౌకర్యం పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కెటిఆర్ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని లేకపోతే మహిళల ఆగ్రహానికి గురిగాక తప్పదని అన్నారు. చర్ల పద్మ మాట్లాడుతూ, మహిళలు పని లేకుండా బస్సులల్లో తిరుగరని ఎంతో బాధ్యతతో కుటుంబాన్ని నెట్టుకొస్తారని అవినీతి డబ్బులతో కళ్ళు నెత్తికెక్కిన కెటిఆర్ మహిళలను అవమాన పరుస్తున్నాడని వెంటనే క్షమాపణ చెప్పకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజొద్దిన్, ముక్క భాస్కర్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,జ్యోతి రెడ్డి, రజితా రెడ్డి,మెరుగు స్వప్న,మాలోతు మహాలక్ష్మి,అస్తపురం తిరుమల,నెన్నెల పద్మ,రాచర్ల



లత,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిడి రమేష్,కుర్ర పోచయ్య,మహమ్మద్ చాంద్,దండి రవీందర్,షేక్ షేహెన్ష,సుదర్శన్,మిరాజ్,అష్రఫ్,మాసుం ఖాన్,పాంద్రాల లింగమూర్తి,పెద్దిగారి తిరుపతి,జిలకర రమేష్,గణపతి, అనీఫ్, జమిల్,రాజ్ కుమార్,అబ్దుల్ భారీ,బషీర్,సయ్యద్ ఖలీల్,అనిల్,జుబెర్,సతీష్ రావు,ఇమ్రాన్, లింగంపల్లి లక్ష్మణ్,ఆంజనేయులు,కీర్తి కుమార్,ఆల్వాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అరకొర రుణమాఫీ చేసి రైతును నమ్మించి మోసం చేసారు

- రుణమాఫీ అంకెల గారడీ
- రైతు భరోసా నే రుణమాఫీ గా చూపించిన ముఖ్యమంత్రి రేవంత్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**కరీంనగర్, ఆగస్టు 16(నినాదం న్యూస్):**
శుక్రవారం కరీంనగర్ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అరకొర రుణమాఫీ చేసి రైతును నమ్మించి మోసం చేసారు. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే అబద్దాలు,అబద్దాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అవే అబద్దాలతో పాలన సాగిస్తోంది నమ్మిన రైతాంగాన్ని కాంగ్రెస్ అత్యంత గోరంగ మోసం చేసింది. ఒకే వేదికపై రుణమాఫీ గురించి మంత్రుల తలోమాట అబద్దాలు ఆడుతూ అడ్డంగా దొరికిన మంత్రులు భట్టి విక్రమార్క రుణమాఫీకి 6 వేల కోట్లు విడుదల తుమ్మల నాగేశ్వరరావు రుణమాఫీ కీ 31 వేల కోట్లు విడుదల అంటున్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ గెలిచిన వెంటనే డిసెంబరు 9 ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట గొప్పలు ప్రజలు చెప్పిన విషయం అందరూ విన్నారు. రుణమాఫీ అంటూ రాష్ట్రంలోని అన్ని గుడుల మీద ఒట్లు పెట్టిన రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేశాడు చివరకు సగం మంది రైతులను మోసం చేసారు. బీఆర్ఎస్ సర్కారు 2018లో రూ.లక్ష వరకు రుణమాఫీకి 36.68 లక్షల లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాంఇప్పుడు కాం గ్రెస్ సర్కారు రూ. 2 లక్షల వరకు రుణమాఫీకి మూడు విడతల్లో సుమారు 23.75 లక్షల మంది రైతులకు మాత్రమే, ఇచ్చి దాదాపు 46.25 లక్షల రైతులు రుణమాఫీకి నోచుకోలేకపోతున్నారు. మా హయాం కంటే, కాంగ్రెస్ పాలనలో రుణమాఫీ పొందే రైతుల సంఖ్య 13




లక్షలు తగ్గింది అర్హుల సంఖ్య తగ్గడంలోమతులబు ఎంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి 2014లో కేసీఆర్ సర్కార్ లక్ష లోపు రుణాలను మాఫీ చేయడానికి రూ. 16,144 కోట్లు వెచ్చించ్చించి సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చారు. బిఆర్ఎస్ పార్టీ విలీనం గురించి పై స్పందించిన కొప్పుల ఈశ్వర్ ఇది పూర్తిగా అవాస్తవం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కి లక్షల కార్యకర్తలు ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్, మాజీ మేయర్ రవింధర్ సింగ్ పాల్గొన్నారు.

## విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకో బండి సంజయ్

### -అవగాహన రాహిత్యంతో అవాకులు, చవాకులు పేల్చకు,రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలి

### -కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్,ఆగస్టు 16(నినాదం న్యూస్):**
కేంద్ర మంత్రి బండి సంజయ్ అసలు విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, సంచలనాల కోసం అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు. బండి సంజయ్ రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం వెలిచాల రాజేందర్ రావ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. చైనా విధానం, విదేశాంగ విధానం పై నీకు ఏమైనా పరిజ్ఞానం ఉందా రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అసలు గాంధీ కుటుంబం గురించి నీకేం తెలుసు అని బండి సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చైనా మద్దతుగా వ్యవహరిస్తున్నారని పేర్కొనడం బండి సంజయ్ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం అని మండిపడ్డారు. 1962లో చైనాకు ఇండియాకు యుద్ధం ఎందుకు జరిగిందో తెలుసా అప్పటి ప్రధానిగా వ్యవహరించిన జవహర్లాల్ నెహ్రూ చైనాను ఎలా తిప్పి కొట్టారో తెలుసా కనీస పరిజ్ఞానం లేకుండా చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడితే జనంలో నవ్వుల పాలు కావడం ఖాయమని హితవు పలికారు. దేశం కోసం ఇందిరాగాంధీ తన బాడీగార్డు చేతిలో హత్యకు గురయ్యారని, అలాగే రాజీవ్ గాంధీ ఎల్ టీ టి ఈ మిలిటెంట్ల చేతిలో చనిపోయారని గుర్తు చేశారు. దేశం కోసం తమ ప్రాణాలనే బలిదానం చేసిన గాంధీ కుటుంబం పై అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని హెచ్చరించారు. కనీస పరిజ్ఞానం లేకుండా నాలుకకు ఏది వస్తే అది మాట్లాడడం తగదని, ప్రజలు కూడా నాలెడ్జ్ లేదని గమనిస్తున్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రాష్ట్ర కన్వీనర్గా జక్కే వీరస్వామి గౌడ్



**జమ్మికుంట,ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆగస్టు 18న నిర్వహించే సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 374 వ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతు గత 20 సంవత్సరాలుగా రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గౌడ గీతావృత్తిదారుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తు పలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి సర్దార్ సర్వాయిపాపన్న ఆలోచన స్ఫూర్తితో పాపన్న భావజాలాన్ని సిద్ధాంతానికి కట్టుబడి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నందుకు ప్రభుత్వం గుర్తించి పాపన్న 374 జయంతి రాష్ట్ర కన్వీనర్ నియమించినదుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్ కి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. సర్దార్ సర్వాయిపాపన్న జయంతి కి గౌడ కులస్తులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర రాజధాని తో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో జరిగే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని జక్కే వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు..

## నివాళులర్పించిన రాం రెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 ( నినాదం న్యూస్) :**
ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి సతీమణి అల్లం ఉమారాణి ఇటీవల మరణించడంతో శుక్రవారం మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి ఉన్నారు.

# ఆలూతో పరేషాన్..

## ఎంత ఇష్టమైనా దూరంగా ఉండాల్సిందే!



**పిల్లలు, పెద్దలు ఇష్టపడే ఆహారాల్లో మొదట చెప్పుకునేది ఆలూ ఫ్రైనే. పప్పు, చారు, సాంబారుకు కాంబినేషన్‌గా బంగాళాదుంపల్ని ఫస్ట్ ఛాయిస్‌గా ఎంచుకుంటారు.**

ఉడికించిన కూరగాయల నుంచి వేయించిన ఫ్రైలు, మాంసం, గుడ్డు ఇలా ఏ వంటకం అయినా బంగాళాదుంపలు కాంబినేషన్ తప్పకుండా ఉంటుంది.

అయితే బంగాళదుంపల్లో విటమిన్లు, ఖనిజాలు వంటి బహుళ పోషకాలను ఉన్నప్పటికీ, వీటిల్లో అధిక స్థాయిలో గ్లూకోజ్, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి అందరి ఆరోగ్యానికి మేలు చేయవు. ముఖ్యంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు బంగాళదుంపలు అస్సుల తినకూడదు.

బంగాళదుంపల్లో చాలా ఎక్కువ స్థాయిలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. వీటిల్లో ఉండే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయి. కాబట్టి మధుమేహ రోగులు బంగాళదుంపలు అస్సలు తినకూడదు.

బదులుగా ప్రోటీన్ అధికంగా ఉండే వాటిల్లో సోయాబీన్స్ ఒకటి. అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ రీసెర్చ్ ప్రకారం.. సోయాబీన్స్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. బంగాళదుంపలు ఎక్కువగా తినడం వల్ల బరువు పెరగడంతో పాటు చేతులు, కాళ్లలో వాపు వస్తుంది. మీకూ ఈ సమస్య ఉంటే బంగాళదుంపలను తినకపోవడమే మంచిది. అలాగే బంగాళదుంపలు తిన్న తర్వాత చాలా మంది ఎసిడిటీ సమస్యలతో బాధపడుతుంటారు. మీరూ ఎసిడిటీ సమస్యతో బాధపడుతుంటే బంగాళదుంపల వంటలకు దూరంగా ఉండటం మంచిది. ముఖ్యంగా బంగాళాదుంప కూరలకు తక్కువ మసాలాలు వేయాలి. చిప్స్, ఆలూ-పరోటా వంటి వేయించిన ఆహారాలకు కూడా దూరంగా ఉండాలి.

అవని

# ప్రోటీన్ లోపాన్ని తరిమే ఆహారాలు..

## మహిళలు వీటిని తప్పక తీసుకోవాలి

**నేటి బిజీ లైఫ్‌లో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడం అతిపెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా మహిళలకు కొన్ని ముఖ్యమైన పోషకాలు అవసరం. ప్రోటీన్‌తో కూడిన ఆహారాలు తప్పనిసరిగా తీసుకోవాలి. లేదంటే కండరాల బలహీనత ఏర్పడి తీవ్ర సమస్యలు దాడి చేస్తాయి.**

ఆరోగ్యమైన ఆహారంలో పాలకూర ఉత్తమమైనది. పాలకూర శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే బాదంలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. శరీరంలో టెస్టోస్టెరాన్, ఈస్ట్రోజెన్ స్థాయిలను క్రమబద్ధీకరించడంలో ఇది ఉపయోగపడుతుంది. మెగ్నీషియం సాధారణంగా కండరాలు, నరాల పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది. శరీరానికి శక్తిని అందించి గుండె, రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.

పెరుగులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలను బలపరుస్తుంది. కాల్షియం బోలు ఎముకల వంటి వ్యాధుల ప్రమాదాన్నిఓ తగ్గిస్తుంది. కానీ పెరుగును పంచదార కలిపి తింటే మాత్రం ఇది జరగదు. బదులుగా, పోషక విలువలను పెంచడానికి పెరుగులో కొన్ని తరిగిన పండ్లను జోడించి తినవచ్చు.

శక్తిని పెంచుకోవడానికి డార్క్ చాక్లెట్, బ్లాక్ కాఫీ తీసుకోవచ్చు. బ్లాక్ కాఫీ, డార్క్ చాక్లెట్ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. చాక్లెట్‌లో ఉండే కోకోలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఓట్స్‌ని కూడా ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులోని ప్రోటీన్ శరీరానికి శక్తిని ఇస్తుంది. ఫలితంగా ఎముకలు దృఢంగా మారుతాయి.

టొమాటోలో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ అధికంగా ఉంటుంది. ఇది పురుషుల్లో ప్రోస్టేట్ క్యాన్సర్ నుంచి కాపాడుతుంది. పురుషులలో ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా వయస్సుతో పెరుగుతుంది. కాబట్టి టమోటాలు తినడం మంచిది.

బంగాళదుం పలలో అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం ఉంటుంది. అంతేకాకుండా బంగాళాదుంపలలో కొంత మొత్తంలో విటమిన్ సి, ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ ప్రక్రియను బలపరుస్తుంది.

శరీరంలో శక్తిని నిర్వహించడానికి తృణధాన్యాలు కూడా తినవచ్చు.



# మందార పువ్వుల టీ..

## డైలీ తీసుకుంటే జరిగే మ్యాజిక్ ఇదే..!



**మందార పూలతో తయారు చేసిన టీ రోజూ తీసుకోవటం వల్ల గుండె సమస్యలు దూరం చేసుకోవచ్చు.. అలాగే అల్జీమర్స్, ఆర్థరైటిస్ సమస్యలతో బాధపడేవారికి కూడా ఈ టీతో ఉపశమనం లభిస్తుంది అంటున్నారు ఆయుర్వేద నిపుణులు.**



రక్తపోటును తగ్గించడంలో ఈ టీ చాలా మేలు చేస్తుంది. అలాగే ఈ టీ కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందుకోసం ఎండిపోయిన మందారపూల రెమ్మలను రెండు, మూడు స్పూన్లు తీసుకోవాలి. వీటిని రెండు కప్పుల నీటిలో వేసి ఐదు నిమిషాలపాటు మరిగించాలి. అంతే మందారపూల టీ తయారైనట్లే. వీటిని వడబోసి.. కాస్త తేనె, నిమ్మకాయ రసం కలుపుకుని తాగేయాలి. ఇలా తయారు చేసుకున్న మందారపూల టీని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. శరీరంలోని కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. మనం తీసుకునే కార్బో హైడ్రేట్స్ ని కూడా ఫ్యాట్స్ గా మారకుండా అడ్డుకుంటుంది. దీంతో క్రమంగా బరువు తగ్గించడంలో తొడ్పడుతుంది.


హై బీపీ ఉన్నవారు కూడా రెగ్యులర్ గా ఈ మందార టీ తాగాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.. ఇలా తాగడం వల్ల బీపీ చాలా వరకు కంట్రోల్ లో ఉంటుంది. రెగ్యులర్ గా తాగడం వల్ల హై బీపీ కి ఇక మీరు మందులు వాడాల్సిన అవసరం కూడా ఉండదని చెబుతున్నారు.మందార పువ్వు టీ కాలేయ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఈ టీ శరీరంలోని వివిధ రకాల టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. మందారపూల టీలో యాంటీడిప్రెసెంట్ ప్రాపర్టీలు పుష్కలంగా ఉంటాయి. ఇవి.. మన బాడీలో యాంక్సైటీ, డిప్రెషనల్ లాంటివి తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఇది చర్మం, జుట్టు సంరక్షణలో కూడా గొప్పగా పనిచేస్తుంది.

నినాదం మార్కెట్

NINADAM MARKET

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

## నిమిషాల్లోనే రూ.3.67 లక్షల కోట్ల లాభం



దేశీయ స్టాక్ మార్కెటు వారాంతంలో(శుక్రవారం) భారీ లాభాలతో మొదలయ్యాయి. ప్రధాన సూచీలు మొత్తం ఎగువకు పయనించాయి. ఈ నేపథ్యంలో ఉదయం 9.30 గంటలకు సెన్సెక్స్ మంచి ఓపెనింగ్ కనబరిచి 593.67 పాయింట్లు పెరిగి 79,699.55 వద్ద ట్రేడైంది. నిఫ్టీ 50 172.30 పాయింట్లు లేదా 0.71 శాతం పెరుగుదలతో 24,316.05 వద్ద ట్రేడైంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ కూడా 400 పాయింట్లకు పైగా లాభంతో ప్రారంభమైంది. ఒక రోజు క్రితం సెన్సెక్స్ 79,105.88 వద్ద, నిఫ్టీ 24,143.75 వద్ద ముగిశాయి.

ఇన్వెస్టర్ల సంపద


గ్లోబల్ మార్కెట్ నుంచి వచ్చిన బలమైన సంకేతాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లో పాజిటివ్ ట్రెండ్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఊహించిన దాని కంటే మెరుగైన రిటైల్ విక్రయాలు సహా పలు అంశాల నేపథ్యంలో బలమైన పెరుగుదలకు దారితీసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్కెట్లకు గొప్ప మద్దతును లభించింది. దేశీయ స్టాక్ మార్కెట్లో రంగాల సూచీలు అన్ని గ్రీన్‌లో ఉన్నాయి. ఆటో, ఐటీ, మెటల్, మీడియా, ఆయిల్ %డ% గ్యాస్‌ల నిఫ్టీ సూచీలు ఒక్కొక్కటి 1 శాతం కంటే ఎక్కువ పెరిగాయి.

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో కూడా మంచి కొనుగోళ్లు నమోదయ్యాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీలు ఒక్కొక్కటి అర శాతానికి పైగా పెరిగాయి. ఓవరాల్‌గా బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ క్యాప్ విలువ రూ.3.67 లక్షల కోట్లు పెరిగింది. అంటే మార్కెట్ ప్రారంభమైన వెంటనే ఇన్వెస్టర్ల సంపద రూ.3.67 లక్షల కోట్లు పెరిగిందని చెప్పవచ్చు.

పలు షేర్లలో

సెన్సెక్స్‌లో 30 షేర్లు జాబితా చేయబడగా, వాటిలో 28 గ్రీన్ జోన్‌లో ఉన్నాయి. %వీడవీ%, టాటా స్టీల్‌లలో అతిపెద్ద పెరుగుదల కనిపించింది. మరోవైపు పవర్ గ్రిడ్, %ఎఖూ% క్షీణతలో ఉన్నాయి. %దీఞు%లో 2685 షేర్లు ట్రేడ్ అవుతున్నాయి. ఇందులో 1997 షేర్లు స్ట్రాంగ్ గా కనిపించగా, 538 క్షీణతతో, 150 ఎలాంటి మార్పును కనబరచలేదు. ఇది కాకుండా 74 షేర్లు ఏడాది గరిష్టానికి, 17 షేర్లు ఏడాది కనిష్టానికి పడిపోయాయి. 90 షేర్లు అప్పర్ సర్క్యూట్‌కు చేరుకోగా, 74 షేర్లు లోయర్ సర్క్యూట్‌కు చేరుకున్నాయి.

# 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనున్న భారత్



**భారత్ వృద్ధి రేటు ఆశించిన దాని కన్నా మెరుగ్గా ఉందని, 2027 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ఐఎంఎఫ్ తొలి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గీతా గోపీనాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ అంచనాలకు మించి వృద్ధి రేటు నమోదు చేసిందని అన్నారు. ప్రైవేట్ వినిమయం కూడా పుంజుకుంటున్నదని పేర్కొన్నారు.**

రుతుపవనాలు ఆశాజనకంగా ఉండటంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారత్ వృద్ధి రేటు అంచనాను 7 శాతంగా ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఆర్థిక సర్వేలో కేంద్ర ప్రభుత్వం అంచనాలు 6.5 శాతం కంటే ఐఎంఎఫ్ వృద్ధి రేటు అంచనా అధికం కావడం గమనార్హం. 2027 నాటికి భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. గత ఏడాది ప్రైవేట్ వినిమయ వృద్ధి 4 శాతం కాగా, గ్రామీణ వినిమయంలో పెరుగుదలతో ఈ ఏడాది ప్రైవేట్ వినిమయం మెరుగవుతుందని అంచనా వేస్తున్నామని గీతా గోపీనాథ్ పేర్కొన్నారు.

ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు వివరాలు వెల్లడించారు. ద్విచక్ర వాహన విక్రయాలు, కన్జ్యూమర్ గూడ్స్ విక్రయాలు ఊపందుకోవడం గమనించవచ్చని చెప్పారు. రుతుపవనాలు సానుకూలంగా ఉండటంతో పంటల దిగుబడులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ ఆదాయాలు పెరిగితే గ్రామీణ వినిమయం ఊపందుకుంటుందని చెప్పారు. ఈ కారణాలతో తాము భారత వృద్ధి రేటును అప్‌గ్రేడ్ చేశామని గీతా గోపీనాథ్ వివరించారు.

# ఓలా కొత్త ఈ-బైక్ స్టన్నింగ్ లుక్ చూశారా?

## ఏకంగా 579కి.మీల రేంజ్..

**ఎలక్ట్రిక్ వాహన శ్రేణికి సంబంధించి ఓలా బ్రాండ్ కు మంచి పేరుంది. అత్యాధునిక ఫీచర్లు, ఆకర్షణీయ హంగులతో ఈ-స్కూటర్లను ఈ కంపెనీ పరిచయం చేసింది. ప్రస్తుతం భారత మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎలక్ట్రిక్ స్కూటర్లు ఓలా కంపెనీవే.**



ఇప్పుడు ఓలా స్కూటర్ల నుంచి బైక్ లపై తన ఫోకస్ ను మళ్లించింది. ఈ మేరకు మూడు మోటార్ సైకిళ్లను ఒకేసారి లాంచ్ చేసింది. ఓలా రోడ్‌స్టర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ రేంజ్ పేరిట వాటిని పరిచయం చేసింది. రోడ్‌స్టర్ ఎక్స్, రోడ్‌స్టర్, రోడ్‌స్టర్ ప్రో అనే మూడు వేరియంట్లను మార్కెట్లోకి తీసుకొచ్చింది. వీటిల్లో ప్రారంభ వేరియంట్ రోడ్‌స్టర్ ఎక్స్ ధర రూ. 74,999(ఎక్స్ షోరూం) నుంచి రూ. 99,999(ఎక్స్ షోరూం) మధ్య ఉంటుంది. కాగా కాగా హై ఎండ్ వేరియంట్ రోడ్‌స్టర్ ప్రో రూ. 2 లక్షల(ఎక్స్ షోరూం) నుంచి రూ. 2.50లక్షలు(ఎక్స్ షోరూం) వరకూ ఉంటుంది. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

రోడ్‌స్టర్ ఎక్స్ స్పెసిఫికేషన్లు..

రోడ్‌స్టర్ ఎక్స్ బైక్ మూడు బ్యాటరీ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. 2.5కేడబ్ల్యూహెచ్, 3.5కేడబ్ల్యూహెచ్, 4.5కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో ఉంటుంది. రోడ్‌స్టర్ కూడా 3.5కేడబ్ల్యూహెచ్, 4.5కేడబ్ల్యూహెచ్, 6కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. అయితే రోడ్‌స్టర్ ప్రో 8కేడబ్ల్యూహెచ్,16కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో లభిస్తుంది. కాగా ఈ బైక్ లన్నింటికీ ప్రీ బుకింగ్ లను ఓలా ప్రారంభించింది. రోడ్‌స్టర్ ఎక్స్, రోడ్‌స్టర్ మోడళ్ల డెలివరీలు ఈ ఆర్థిక సంవత్సరం నాలుగో క్వార్టర్లో ప్రారంభమవుతాయి. అదే సమయంలో రోడ్‌స్టర్ ప్రో డెలివరీలు వచ్చే ఆర్థిక సంవత్సరం నాలుగో క్వార్టర్లో ప్రారంభమవుతాయి.

ఎనిమదేళ్ల వారంటీ..

ఓలా ఎస్1 స్కూటర్ పోర్ట్‌ఫోలియోతో సమానంగా, బ్యాటరీ వారంటీని మోటార్‌సైకిల్ పోర్ట్‌ఫోలియో మొత్తానికి ఎనిమిదేళ్ల పాటు అందిస్తుంది. అంతేకాకుండా, వచ్చే ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ నాటికి కంపెనీ తన ఎలక్ట్రిక్ వాహనాలలో దాని సొంత బ్యాటరీలను ఏకీకృతం చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ప్రస్తుతం ఓలా గిగాఫ్యాక్టరీలో ట్రయల్ ప్రొడక్షన్‌లో ఉంది. ఓలా ఎలక్ట్రిక్ భవిష్యత్ వాహనాలన్నీ దాని జెన్-3 ప్లాట్‌ఫారమ్‌పై ఆధారపడి ఉంటాయి. ఓలా ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో తన కొత్త మూవ్‌ఓఎస్ 5 బీటా వెర్షన్‌ను కూడా పరిచయం చేయనుంది.

రేంజ్ ఇది..

రోడ్‌స్టర్ ఎక్స్ 11కేడబ్ల్యూ పీక్ పవర్ అవుట్‌పుట్, రోడ్‌స్టర్ 13కేడబ్ల్యూ పీక్ పవర్ అవుట్‌పుట్, రోడ్‌స్టర్ ప్రో 52కేడబ్ల్యూ పీక్ పవర్, 105ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. టాప్-ఎండ్ రోడ్‌స్టర్ ఎక్స్ వేరియంట్ 200కిమీ పరిధిని కలిగి ఉంటుందని కంపెనీ క్లయిమ్ చేస్తోంది. రోడ్‌స్టర్ క్లెయిమ్ చేసిన పరిధి 248కిమీ. రోడ్‌స్టర్ ప్రో టాప్ వేరియంట్ 579కిమీల రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రకటిస్తోంది.

## పాత్రికేయ కుటుంబాన్ని పరామర్శించిన ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్, ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నమస్తే తెలం గాణ దినపత్రిక పాత్రికేయుడు బైరగోని రవీందర్ గౌడ్,టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరగోని ప్రభాకర్ గౌడ్ ల తండ్రి బైరగోని బక్కయ్య గౌడ్ ఆదివారం గుండెపోటుతో మరణించారు.వారి కుటుంబాన్ని ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి పరామర్శించారు.కీర్తిశేషులు బక్కయ్య గౌడ్ చి త్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

## వరలక్ష్మి మాత దయవల్ల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు పల్ల అపర్ణ**
**-వైభవంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు...**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 16 నినాదం న్యూస్ :**
వరలక్ష్మి మాత దయవల్ల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి అని పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహి ళా సంఘ అధ్యక్షురాలు పల్ల అపర్ణ మహిళలకు వాయనాలు సమర్పించారు. వరలక్ష్మీ దేవి శ్రావ ణ శుక్రవారం పూట వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు.వరలక్ష్మివ్రతాన్ని పురస్కరించు కొనిప్రత్యేక పూజలు నిర్వహించి,మహిళలకు వాయనాలు సమర్పించిన అనంతరం మాట్లాడు తూ వరలక్ష్మి మాత అమ్మవారి దయవల్ల ప్రజ లంతా సుభిక్షంగా ఉండా లని కోరారు.అలాగే మహిళల సౌభాగ్యం కోసం ఈ పూజలు వ్రతాలు చేస్తామని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో సుజా త మంజుల, కీర్తి,జ్యోతి,సౌమ్య,సంధ్య,ధనలక్ష్మి ,సంధ్య,రాణి మహిళలకు వాయనాలు అంద జేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 16 (నినాదం న్యూస్):**
బాధిత కుటుంబాన్ని మున్సి పల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పరామర్శించారు.శు క్రవారం గోదావరిఖని వార్త సీనియర్ రిపోర్టర్ ,చిన్ననాటి మిత్రుడు అయిన నాయిని మధు నయ్య ఇటీవల మరణించాడు.వారి కుటుంబా న్ని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజ మల్లు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తె లిపారు.

## బంగ్లాదేశ్ హిందువులపై దాడులు ఆపాలి

**-మతోన్మాదులకు వ్యతిరేకంగా ర్యాలీ**
**-భారీగా తరలివచ్చిన యువకులు**



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు16(నినాదం):**
బంగ్లాదేశులో హిందువులపై జరుగుతున్న హింసాత్మక మారణకాండను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బీజేపీ నాయకులు హెచ్చరించారు.హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ,పథకం ప్రకారమే హిందువులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దాడుల వెనక ఒక రాజకీయ పార్టీకి చెందిన అధినేత హస్తం ఉందనే ఆరోపణలపై విచారణ జరిపించి,చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బంగ్లాదేశ్ హిందువులకు బాసటగా ఉంటామని,ఇప్పటికే భారత ప్రభుత్వం ద్వారా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు వివరించారు.ర్యాలీ సందర్భంగా వివిధ వర్గాలకు చెందిన వ్యాపార,వాణిజ్య, విద్యాసంస్థలకు చెందిన వారు పాల్గొన్నారు.అలాగే పట్టణంలోని వ్యాపారవేతలు స్వచ్ఛందంగా బందును పాటించారు. బంగ్లాదేశ్ ఇస్లామిక్ అతివాదుల దమనకాండతో ఆవేదనకు గురైన యువత ర్యాలీకి తరలివచ్చి సంఘీభావాన్ని తెలిపారు.ఈ నిరసన ర్యాలీలో నాయకులు కావేటి రాజగోపాల్, శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు,మేకల శ్రీనివాస్, పోల్సాని సంపత్ రావు,పెండ్యాల కరుణాకర్,పెండ్యాల కుమార్,జంగ చక్రధర్ రెడ్డి,మంథని నర్సింగ్,దీపారాం దిలీప్, మంచాల వరప్రసాద్,కమల్ శార్ద,మల్లేశం,ఈర్ల శంకర్,ఎర్రోళ్ల శ్రీకాంత్,హిందువాహిని నాయకులు వియ్యంకార్ సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఖబ్బర్ధార్ కె. టి.ఆర్. మహిళలను కించపరిస్తే ఊరుకోం!

**-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ నినాదం న్యూస్ :** జిల్లా కేంద్రం బస్టాండ్ ముందు శుక్రవారం రోజున అంబేద్కర్ చౌక్ ముందు దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్యామ్ నాయక్, మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహిళల కు ఇచ్చిన మాటా ప్రకారము ఆర్ టి సీ లో ఉచిత ప్రయాణం అమలు చెస్తే మింగుడు పడని కె టి ఆర్ బాధ్యత గల పదవిలో కొనసాగుతు మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలను చూసి సహించలేక ఇలా అక్కసు ను ప్రదర్శించే ప్రయత్నం చెస్తే, ప్రజలే శిక్షస్తారని, ప్రజాలుఎక్కడికక్కడ నీలాదీయాలని పిలుపు ఇచ్చారు. మరో సారి ఈ లాంటి మాటలు పునరావృతం కాకుండా చూసుకోవాలి అని అన్నారు. వారి వెంట స్థానిక నాయకులు నిజాం, మారుతి పటేల్, శంకర్ పటేల్, జక్కన్నా, బాళేష్, గడ్డల సత్తయ్య, మల్లికార్జున్,వెంకటేష్, మిలింధ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

- శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్
- ముదిరాజులను బిసి ఏలో చేర్చాలి



**సుల్తానాబాద్, ఆగస్ట్ 16 (నినాదం న్యూస్):**
ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి ప్రభు త్వం కృషి చేయాలి అని శాసనమండలి డిప్యు టీ స్పీకర్ బండ ప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు. 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకొని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరించి,తిరుగు ప్రయాణంలో సుల్తా నాబాద్ మండల కేంద్రంలో గుర్రాల మల్లేశం ఆ ధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో స న్మానించారు.ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ అభయ హస్తంలో మ్యానిఫెస్టోలో ముదిరాజ్ కులస్తుల అభ్యున్న తి కోసం పెట్టిన అంశాలను అమలు చేయవల సిందిగా తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండలాలలో ఎ మ్మార్వోల ద్వారా రిప్రజెంటేషన్ తెలంగాణ ము దిరాజ్ మహాసభ అందజేయడం జరిగిందని అ న్నారు. 2009వ సంవత్సరంలో ఫిబ్రవరి 19న వెలువడిన జీవో నెంబర్ 15 ను యధాతధంగా అమలు చేయవలసిందిగా రిప్రజెంటేషన్ లో కోరి నట్టు బండ ప్రకాష్ పేర్కొన్నారు.ముదిరాజ్ కుల స్తుల చిరకాల కోరికైనా బీసీ డీ నుండి ఏకు ము దిరాజ్ కులస్తులను చేర్చాలని అన్నారు.ముది రాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అవసరమైన మేరకు నిధులు విడుదల చేయాలని,చెరువు లు, కుంటలపై, ముదిరాజులు బెస్తలకే హక్కులు ఉండే విధంగా చట్టం తేవడం, మచ్చ పరిశ్రమను అభివృద్ధి పరిచి దాంట్లో ఉన్న వివాదాలను తొల గించి పూర్తిస్థాయి నిధులు కే నిర్ణయించి అభివృ ద్ధి చేయడం అంశాలను రిప్రజెంటేషన్ లో పొం దుపరిచామని అన్నారు.తదితర అంశాలను రా ష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బండ ప్రకాష్ డిమాండ్ చేశారు.2010లో అప్పటి ము ఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముదిరాజ్ కులస్తుల ను బిసి-డి నుండి ఏ కు మార్చుతున్నట్టు ప్రక టించినప్పటికీ అట్టి విషయాన్ని జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులుసుప్రీంకోర్టులో కేసు వేయ డం జరిగిందని అన్నారు. ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా బీసీఏలో ముదిరాజులను చేర్చేఅంశంపై కోర్టుచుట్టూ తిరి గి అలసిపోవడం జరిగిందని అన్నారు.2022 అక్టోబర్ సుప్రీంకోర్టుతదితర సమస్యను రాష్ట్రం లోని పరిష్కరించుకోవాలని సూచించి నప్పటికీ తెలంగాణ బీసీ కమిషన్ సంసిద్ధత వ్యక్తం చేసిన సమస్యను తొందరగా పరిష్కరించాలని అను మతి ఇచ్చారని గుర్తు చేశారు.అనేక కారణాల వల్ల గత ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించి నప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానంగా ఎన్నికల హామీల్లో పేర్కొన్నప్పటికీ త్వరగా సమ స్యను పరిష్కరించి ముదిరాజులను అన్ని విధా ల ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి తొ మ్మిది నెలలు ఏర్పడి ఉద్యోగాల నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ ప్రకటించిన సందర్భంలో ముది రాజ్ విద్యార్థుల్లోఒక రకమైన ఆందోళన నెలకొం ది అని అన్నారు.సమస్య పరిష్కారమైతే ముది రాజ్ కులస్తుల పిల్లలకు విద్యారంగంలో మెడిసి న్ ఇంజనీర్ తదితర మెడిసిన్ ఇంజనీర్ సీట్లు పెరిగి ఉన్నత విద్యకు నోచుకునే అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరా జ్ కులస్తులు 40 లక్షల పై చీలుకు ఉంటారని ఫై నాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ మిగ తా కార్పొరేషన్ లాగా 50 కోట్లు కేటాయించడం ఏమాత్రం సరిపోదని వెంటనే 1000 కోట్ల రూపా యలు కేటాయించాలని అన్నారు.రాష్ట్ర ప్రభు త్వం అనేక కార్యక్రమాలను పరిష్కరిస్తున్న తరు ణంలో ఎలక్షన్ల ముందు అనేక సమావేశాలు మీ టింగ్లో ముదిరాజుల పై చూపించిన సానుకూలత ను ఆచరణలోకి తేవాలని అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే త్వరలోనే తె లంగాణ ముదిరాజ్ మహాసభ చేపట్టబోయే కా ర్యచరణను ప్రకటిస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా ఉన్న జిల్లా ముదిరాజ్ మహాసభ నాయ కులను సంప్రదింపులు జరగడం జరిగిందని అ న్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, సుల్తానాబాద్ కౌన్సిలర్ గుర్రాల శ్రీని వాస్ ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు బోయిని వినోద్,భారత రాష్ట్ర సమి తి సీనియర్ నాయకులు పురం రమణలతో పా టు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా బంద్ సంపూర్ణం

**సుల్తానాబాద్, ఆగస్ట్ 16 (నినాదం న్యూస్):**
బంగ్లాదేశ్ లోహిందువులను,హిందూదేవాలయ లపై జరుగుతున్న హింసాత్మక మారణకాండను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్ప దని హిందూ ఐక్యవేదిక హెచ్చరించారు.శుక్రవా రంసుల్తానాబాద్ మండలకేంద్రంలో స్వచ్ఛందంగా వర్తక,వాణిజ్య వ్యాపార సంస్థలు,హొటల్‌లు, సినిమాహాలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల లు,కళాశాలలు సంపూర్ణంగా బంద్ నిర్వహిం చారు.బంగ్లాదేశ్ హిందువులకు బాసటగా ఉం టామని శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పండగ ఉన్న ఉదయం నుండి వ్యాపారులు,విద్యాసంస్థలకు చెం దిన వారు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దాడుల వె నుక ఎవరి హస్తం ఉందో విచారణ జరిపి చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ బంద్ కార్యక్రమంలో హిందూ




బంధువులు,బిజెపి,ఏ బీవీపీ,మైనార్టీ శ్రేణులు,వర్తక వ్యాపారులు స్వ చ్ఛందంగా పాల్గొని హిందూ ఐక్యతనుచాటారు.

## బస్టాండ్‌లో సమస్యలు పరిష్కరించాలని డిపో మేనేజర్‌కు వినతి

**మంథని ఆగస్టు 16 (నినాదం న్యూస్) :**
నిత్యం వందలాది మందితో రద్దీగా ఉండే మంథని బస్టాండ్ లో సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ కు సుమంత్ రెడ్డి ,సోంపల్లి నారాయణరావు,ముస్కులజితేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మంథని బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీ చాలా పెరిగింది కానీ అందుకు తగ్గట్టు సౌకర్యాలు మాత్రం అధికారులు కల్పించడంలో విఫలమయ్యారన్నారు.ముఖ్యంగా రక్షణ వ్యవస్థకు సంబంధించి పోలీసు వారు ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు సీసీ కెమెరాలు పనిచేయడం లేదు కావున ఆర్టీసీ అధికారులు వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్ లోకి వికలాంగులు వీల్ చైర్ తో వచ్చేందుకు దిగేందుకు ర్యాంపు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మహిళలు వృద్ధులు పిల్లలు ఎక్కడానికి దిగడానికి కనీసం మెట్ల సౌకర్యం కూడా లేదని అంతేకాకుండా బస్టాండ్ ఆవరణ ఆకతాయిలకు పోకిరీలకు అడ్డాగా మారిందని,మూత్ర విసర్జనశాల నుండి దుర్వాసన వస్తుండడంతో ప్రయాణికులు బస్టాండ్ ఎదురుగా గల కాలీ స్థలంలో




బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్నారన్నారు.చిన్నపాటి వర్షానికి బస్టాండ్ చెరువులా కనిపిస్తుందని బస్టాండ్ ఆవరణ పందులతో పశువులతో నిండిపోయి రాత్రి పూట బస్టాండ్ ఆవులకు అడ్డాగా మారిందని ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ ను కోరారు.

## మంథని సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ పై చర్యలు తీసుకోవాలి

**మంథని ఆగస్టు 16 (నినాదం న్యూస్):**
మంథని సివిల్ హాస్పిటల్ లో పనిచేసే కాంట్రాక్ట్ వర్కర్ విష్ణు భక్తుల పూర్ణిమ తో బూట్లు తుడిపించుకున్న హాస్పిటల్ సూపరిండెంట్ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.జ్యోతి తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఆగస్టు 15న జండా వందనం అనంతరం హాస్పిటల్ లో అందరూ ఉద్యోగులు ఉండగా కాంట్రాక్ట్ వర్కర్ పూర్ణిమను పిలిచి బూట్లలో ఇసుక ఉందని శు భ్రం చేయాలని ఆదేశించారని ఏమి చేయాలో తెలియక ఆ బూట్లు తుడిచానని స్వాతంత్ర దినోత్సవం రోజే తన అవమానించిన సూపర్డెంట్ పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు కలెక్టర్ ఫిర్యాధు చేశారు. జి.జ్యోతి మాట్లాడుతూ మంథని సివిల్ హాస్పిటల్ అధికారి రాజశేఖర్ కాంట్రాక్టర్ ఉద్యోగిని పట్ల వివరించిన తీరు అవమానకరమని ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా అధికారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయాలని లేకుంటే బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

## తాత్కాలిక తడకల బస్టాండులో తడిసి ముద్దయిన ఆర్టీసీ ప్రయాణికులు





- అకాల వర్షంతో ఆగమైన ప్రయాణికులు తడకల పందిరి దిక్కైన వైనం
- కనీస ఏర్పాట్లు చేయడంలో ఆర్టీసీ అధికారులు విఫలం
- బస్టాండ్ వైపు చూడని స్థానిక ప్రజా ప్రతినిధులు

**సుల్తానాబాద్, ఆగస్ట్ 16 (నినాదం న్యూస్):**
ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన బస్టాండు శిథిల వ్యవ స్థకు చేరడంతో అధికారులు కూల్చి వేశారు.గత కొన్ని రోజుల క్రితం బస్టాండ్ ఆవరణలో ప్రయా ణికుల సౌకర్యార్థం తాత్కాలికంగా తడకల పం దిరిని ఏర్పాటు చేశారు. తాత్కాలిక తడకల టీ ఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో శుక్రవారం కురిసిన అకా ల వర్షంతో ప్రయాణికులు తడిసి ముద్దయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఒక్క సా రిగా భారీ వర్షం కురవడంతో ప్రయాణికులు ఆగ మై చెట్టుకొకరు పుట్టకొకరు అనే విధంగా పరు గులు తీశారు.జాతీయ రహదారిని అనుకొని నా లుగు మండలాల కూడలిగా ఉన్న సుల్తానాబాద్ బస్టాండ్ లో ప్రయాణికుల కోసం ఏర్పాట్లు చేయ డంలో అధికారులు విఫలమయ్యారు.తాత్కాలి క తడకల బస్టాండు ఏర్పాటు చేయడం,వర్షం వస్తే ఏంటి పరిస్థితి అని సరియగు సౌక ర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తడిసిన ప్ర యాణికులు ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఇటీవల బస్ స్టాండ్ పై పెచ్చులు ఊడి పడడం తో మహిళ ప్రయాణికురాలు తీవ్ర గాయాలు కా వడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలిం చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఆ ర్టీసీ అధి కారులు పైకప్పు కూలగొట్టి రేకులు వే యడానికి టెండర్లు పిలిచి,పనులు ప్రారంభించా రు.అసలే వర్షాకాలం అకాల వర్షాలతో ప్రయాణి కులు తాత్కాలిక తడకల బస్టాండు లో ఉండ డం ఎలా అని అధికారులకు ఆమాత్రం ఆలోచన విధానం లేదా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు . ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు అధికారులకు త మ సొంత పనులపై ఉన్న శ్రద్ధ ప్రజలకు సౌకర్యా లు కల్పించడంలో లేదని ప్రయాణికులు అసహ నాన్ని వ్యక్తం చేశారు.జాతీయ రహదారిని అను కోని ఉన్న సుల్తానాబాద్ పట్టణంలో ప్రయాణికు ల సౌకర్యం కొరకు తడక లు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉంది అని పలువురు ప్రయాణికు లు అన్నారు.సుల్తానాబాద్ బస్టాండ్ శిథిల వ్యవ స్థకు చేరి చాలా సంవత్సరాలు గడిచిన,అధికా రుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది.ఇకనై నా అధికారులు ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపి ప్ర యాణికులకు కనీస ఏర్పాట్లు చేయాలని పలు వురు ప్రయాణికులు తమ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

## ఆసిఫాబాద్ బంద్ విజయవంతం!

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16(నినాదం న్యూస్ ):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో శుక్రవారం రోజున హిందూ ఐక్య వేదిక ఇచ్చిన బంద్ విజయవంతం అయింది.బాంగ్లాదేశ్ లో మైనారిటీ లు ఐన హిందువు ల పై జరుగుతున్న దాడులకు నిరసన గ హిందూ ఐక్య వేదిక పిలుపు మేరకు వ్యాపారస్థులు స్వచ్ఛందంగా తమ వ్యాపార సంస్థ లను ముసివేశారు. బందుకు పూర్తి మద్ద తు ప్రకటించారు. బందుకు అన్ని వర్గాల ప్రజల నుండి మద్దతు లభించడం తో ఆసిఫాబాద్ జిల్లా కేం ద్రం నిర్మానుష్యంగా మారింది.



## సకల సౌభాగ్యాలనివ్వమ్మా..!

**-మహాలక్ష్మి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు**



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 16(నినాదం):**
వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లాలో ప్రధాన ఆలయాలు శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు పోటెత్తారు. మంథని మహాలక్ష్మి ఆలయం భక్తులతో సందడిగా మారింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయానికి భక్తుల రాక కొనసాగింది. అలంకరించగా భక్తులు దర్శించుకుని తరింఅమ్మవారికి పసుపు, కుంకుమలు, చీరె, సారె, ఓడిబియ్యం సమర్పించారు. మరోవైపు ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కుంకుమ పూజలు నిర్వహించగా అధిక సంఖ్యలోమహిళలు పాల్గొన్నారు. సకల సౌభాగ్యాలు కలగాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం అర్చకుల ఆశీర్వాదం స్వీకరించారు. మహిళలు పరస్పరం వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. మంథని పట్టణంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయం పోచమ్మ ఆలయాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకుడు ప్రశాంత్ శర్మ ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని లక్ష్మీ గణపతి, సంతోష్ మాత ఆలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి




**కాగజ్ నగర్ ఆగస్టు 1( నినాదం న్యూస్):**
కొమరం భీమ్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ కూడలి నుండి మార్కెట్ మీదుగా బంగ్లాదేశ్ లో హిందువులు,మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీ పట్టణంలోని మార్కెట్ ప్రధాన వీధుల గుండా సాగింది మార్కెట్లోని అన్ని షాపుల వారు బందు చేసి హిందూ ఐక్య వేదిక ఇచ్చిన బందు పిలుపుకు సంపూర్ణంగా మద్దతు తెలపడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు, జైనులు మరియు క్రిస్టియన్లపై గత రెండు వారాలుగా దాడులు,అత్యాచారాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు.అవసరమైతే భారత ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అన్నారు.ఈ నిరసన ర్యాలీలో భజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు శివ గౌడ్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, భాజపా పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, రఘు ఠాకూర్, దెబ్బటి శ్రీనివాస్, కాళిదాస్ మజుందార్, మనోహర్ గౌడ్, సమీర్ గుప్తా, రాజేందర్ జంజోడ్, ముత్తు అశోక్, సమీర్ గుప్తా పెద్ద ఎత్తున యువత, పట్టణ వాసులు పాల్గొన్నారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి!



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి ఆగస్టు 16(నినాదం న్యూస్ )**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలంలో శుక్రవారం రోజున 12:30 గంటల ప్రాంతంలో చౌదరి రమేష్ . కేరమెరి మండల కేంద్రం నుండి చింతకర్ర గ్రామం కు వెళ్ళు దారిలో షేక్ హుస్సేన్ అనే వ్యక్తి యొక్క చేనులో వ్యవసాయం పనులు చేస్తుండగా పిడుగు పడి అక్కడికక్కడే మరణించాడు , మృతుని భార్య అయిన చౌదరి సుమిత్ర ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ విజయ్ తెలిపారు..

## అల్ఫోర్స్‌లో అట్టహాసంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**కరీంనగర్,ఆగస్టు 16(నినాదం న్యూస్):** శ్రావణ మాసం చాలా విశిష్టమైనదని సకల శుభాలను కలిగించేదని తద్వారా సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లె లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్‌లో శ్రావణ లక్ష్మి విశిష్టత తెలిపే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు శ్రీమహా లక్ష్మీమాతకు వారు పూజా కార్యక్రమాన్ని ఆచరించి విద్యార్థు లందరికి ఆశీసులందించారు. శ్రావణ మాసంలో వివిధ శుభకార్యాలను పుణ్య కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో నిర్వహిస్తారని తద్వారా ముక్కోటి దేవతల కృపను పొందగలుగుతామని అభిప్రాయపడ్డారు. శ్రావణ మాసం అనగానే చాలా మందికి గుర్తుకు వచ్చేది వరలక్ష్మి శుక్రవారమని ఈ పరమ పవిత్రమైన రోజున మహిళా మూర్తులందరు సౌభాగ్యవతులై పలు రకాలు గౌరీ వ్రతాలను చేపట్టి తోటి మహిళలతో ఆనందాన్ని పంచుకోవడమే కాకుండా వాయనాలు ఇస్తారని గుర్తుచేశారు.అన్నా దమ్ముల అక్కా చెల్లల బంధాన్ని పటిష్ట పరిచే రాఖీ పౌర్ణమి ఈ మాసంలోనే వస్తుందని ఈ పండుగ సోదరభావాన్ని పెంపొందించడమే కాకుండా సంబంధాలను పటిష్టపరుస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచం వ్యాప్తంగా ఈ వేడుకను చాలా ఆచార సాంప్రదాయాలతో నిర్వహించుకుంటారని గుర్తుచేసారు.పండుగ తెచ్చిందమ్మా ఆనందం ఉత్సహం తదితర నృత్య ప్రదర్శనలు చాలా ఆకర్శింపబడ్డాయి. వేడుకలలో భాగంగా పాఠశాలను చాలా చక్కగా వివిధ రకాల వస్తువులతో అలకరించి వివిధ రకాల ముగ్గులు వేసి వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన నాయకులు



**బెల్లంపల్లి ఆగస్టు 16 (నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తాళ్ల గురిజాల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చుంచు రమేష్‌ను దలితరత్న కుంబాల రాజేష్,మాజి సర్పంచ్ డోలే సురేష్ లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిం చారు. వారు మాట్లాడుతు తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్ర పరిరక్షణ విషయంలో పక్షపాత ధోరణి లేకుండా ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయనను వారు కోరారు.

# కూరగాయల మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే గడ్డం వినోద్, కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి ఆగస్టు 16 (నినాదం న్యూస్)** పట్టణ ప్రజలకు కూరగాయలు,మాంసం ఉత్పత్తులు ఒకే చోట లభించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్ ను వ్యాపారస్తులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు అన్నారు. గురువారం రాత్రి బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో సమీకృత కూరగాయల మార్కెట్ లోని విక్రయ దుకాణాల కేటాయింపు కొరకు లాటరీ పద్ధతిన నిర్వహించిన ఎంపిక కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్ధిదారులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణంలో 7కోట్ల 58లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించిన సమీకృత కూరగాయల సముదాయంలో ఏర్పాటు చేసిన108 దుకాణాల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. సమీకృత మార్కెట్లో వ్యాపారం సజావుగా సాగేలా వ్యాపారస్తులు సహకరించాలని తెలిపారు.స్టాల్ లను పొందిన వ్యాపారస్తులు వారు మాత్రమే ఆయా దుకాణాలలో క్రయ విక్రయ వ్యాపారాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్,జక్కుల శ్వేత,ఎసిపి ఎ రవికుమార్, కమిషనర్ శ్రీనివాసరావు,సంబంధిత అధికారులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో భగ్గుమన్న మహిళలు





- అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి కేటీఆర్ దృష్టి బొమ్మ దహనం
- మహిళలను అవమానిస్తే సహించేది లేదు.
- కేటీఆర్ మహిళలకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలి
- కాంగ్రెస్ హుజురాబాద్ పట్టణ మహిళ అధ్యక్షురాలు యేముల పుష్పలత

**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం న్యూస్):** ఆర్టీసీ బస్సులలో మహిళలు కబుర్లు చెప్పుకుంటూ ప్రయాణం చేస్తున్నారని బస్సులలో రికార్డింగ్ డాన్సులు బ్రేక్ డాన్సులు చేయడని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రాష్ట్రంలో నిరసన సెగలు పెరుగుతాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నేతలందరూ కూడా అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దానం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడవాళ్ళను గౌరవించడం లో మన దేశం అన్ని దేశాలు కంటే ముందు ఉంటుంది అని ప్రపంచ దేశాలే చెప్పుకునే దేశం మనది అలాంటి రాష్ట్రంలో పుట్టిన మాజీ మంత్రి కేటీఆర్ మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వారు అన్నారు.
స్త్రీ లేనిదే జననం లేదు స్త్రీ లేకుంటే ఈ సృష్టి లేదు అనేది మనం చెప్పుకుంటాం అలాంటి దేశంలో పుట్టిన కేటీఆర్ మహిళలను" ఉద్దేశించి రాష్ట్ర మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వారు అన్నారు. ఈ అసభ్య అహంకారపూరిత మాటలను ఖండిస్తూ గురువారం తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు కొలిపాక శంకర్ హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు యండి అఫ్సర్ గంట కిరణ్ రెడ్డి సొల్లు థశరథం విజేందర్ కడారి తిరుమల పుల్ల రాధ శీలగాని లక్ష్మీ రఘుపతి రొంటాల సందీప్ కుర్ర శ్రీనివాస్ గౌడ్ సందమల్ల బాబు కెఆర్ బిక్షపతి యండి షాదిక్ సుజాత సోల్లు సునిత రేణుకా కోమల రిబ్కా మనోహర దేవి ఇమ్మడి నిరంజనీ అరుణ కరీమా స్వరూప గడ్డం రాఘవేంద్ర రాజమౌళి తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

-డా. పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్యే



**సిర్పూర్, ఆగస్టు 16 (నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలం గుండాయిపేటలో ఇటీవల జ్వరంతో మృతి చెందిన జాడే పూజ, భోయర్ కాళిదాస్ కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ హరిష్ బాబు పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంభీకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ అధ్వానంగా ఉందని, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన ఫోన్ లో జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వాహణపై దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మండలాధ్యక్షుడు వానుపటేల్, నాయకులు కుంచాల విజయ్, మృత్యుంజయ్, యశ్వంత్, పండరి, చందు, తదితరులు పాల్గొన్నారు.



# బాలివుడ్‌పై కన్నేసిన శ్రీలీల




కథల ఎంపికలో జోరు చూపిస్తోంది అందాల తార శ్రీలీల. ఇప్పటికే 'భగవంత్ కేసరి', 'గుంటూరు కారం' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈమె.. ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైంది. బాలీవుడ్ కథానాయకుడు సిద్దార్థ్ మల్హోత్రా 'మిట్టి' అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. బల్వీందర్ సింగ్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పుడీ సినిమాలో కథానాయికగా శ్రీలీల ఎంపికైనట్లు సమాచారం. 'కుటుంబ భావోద్వేగాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ కథ విన్న వెంటనే సిద్దార్థ్ సరసన నటించడానికి అంగీకారం తెలిపింది శ్రీలీల. ఈ చిత్రంతో తన బాలీవుడ్ ప్రయాణం ప్రారంభం కాబోతున్నందుకు చాలా ఉత్సాహంగా ఉందీమె. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా చిత్రీకరణను అక్టోబరులో మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నార'ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'రాబిన్‌హుడ్', 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమాలతో బిజీగా ఉంది శ్రీలీల.

సినిమా నినాదం

## మరో సినిమాపై చిరు దృష్టి



కథానాయకుడు చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో సెట్స్‌పై గడుపుతున్న సంగతి తెలిసిందే. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ థ్రిల్లర్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే దీని తర్వాత చిరు చేయనున్న ప్రాజెక్ట్ ఏదన్నది అందరిలో ఆసక్తి రేకెత్తిస్తోంది. అయితే ప్రస్తుతం సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం మోహన్‌రాజా దర్శకత్వంలో చిరు ఓ సినిమా చేసేందుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దీనికి బి.వి.ఎస్ రవి కథ అందిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ స్క్రిప్ట్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని.. ఈ ఏడాదిలోనే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించనున్నారని వార్తలొస్తున్నాయి. నిర్మాతగా చిరు తనయ సుస్మిత కొణిదెల వ్యవహరించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టత వచ్చే అవకాశముంది.

## సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో టబు



'కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను' అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంత మైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది.కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంతమైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఇందులోని తన పాత్ర గురించి కొన్ని ఆసక్తికర సంగతులను పంచుకుంది. ఇందులో సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రను పోషించడం మంచి అనుభవం. ఈ పాత్ర కోసం నన్ను సంప్రదించినప్పుడు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా అంగీకరించాను. బలమైన, తెలివైన, ఆకర్షణీయమైన పాత్ర ఇది. ఒక నటికి ఇలాంటి పాత్రల్లో నటించినప్పుడు చాలా సంతృప్తిగా ఉంటుంది. మునుపెన్నడూ ఇలాంటి భిన్నమైన పాత్రను పోషించలేదు. ఇది ఈ సిరీస్‌కే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఇలాంటి ఓ గొప్ప కథతో ప్రేక్షకులను పలకరించడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చింది. మనిషి మనుగడకు ముప్పు తెచ్చే శక్తులతో హర్కొనెన్ సిస్టర్స్ ఎలా పోరాడారనే కథాంశం ఆధారంగా దీన్ని రూపొందించారు.




## తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రజిషా విజయన్

తనదైన నటనతో తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది రజిషా విజయన్. కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా నటించిన 'సర్దార్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం తెరకెక్కుతోన్న 'సర్దార్2'లోనూ రజిషా కీలక పాత్ర పోషిస్తోందని మేకర్స్ గురువారం ప్రకటించారు. ఆమెకు వెల్‌కమ్ చెబుతూ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పిఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఎస్ జే సూర్య మరో ప్రముఖ పాత్ర చేస్తున్నాడు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోందని, భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నట్టు నిర్మాత తెలియజేశారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. రెండేళ్ల క్రితం వచ్చిన 'సర్దార్' సక్సెస్ అందుకోవడంతో సీక్వెల్‌పైనా అంచనాలు ఏర్పడ్డాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741